# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 19, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు


## రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు



2లో...

## సమ్మక్క జగిత్యాల ప్రాంత బిడ్డ

- 12వ శతాబ్దంలో పొలాస ప్రాంతం గిరిజన దొర మేడ రాజు పాలన
- అడవిలో పులుల సంరక్షణలో దివ్యకాంతులతో ఉన్న పసిపాప
- సమ్మక్కను పొలాసకు తీసుకొచ్చి మెడ రాజు సంరక్షణలో పెంచి సమ్మక్కను మేడారం పాలించే పగిడిద్ద రాజుతో వివాహం
- పగిడిద్దరాజు - సమ్మక్కలకు సారలమ్మ, నాగులమ్మ ఇద్దరు కూతుళ్లు
- ఇప్పటికీ పొలాస గ్రామంలో సమ్మక్కసారలమ్మ దేవాలయం
- 21 నుండి 24 వరకు మేడారం సమ్మక్క సారలమ్మ జాతర
- సమ్మక్క సారలమ్మల దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు, రాష్ట్ర ప్రభుత్వం
- భక్తుల సౌకర్యార్థం బస్సులు, రైళ్లు, హెలికాప్టర్ల ఏర్పాటు

16లో...




జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : సమ్మక్క జగిత్యాల ప్రాంతంలోని పొలాస గ్రామానికి చెందినదని ఇప్పటికీ, గ్రామస్థులు, వయోవృద్ధులు చెబుతుంటారు. తెలంగాణ రాష్ట్రంలో పేరుగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర ఫిబ్రవరి 21 నుండి 24 వరకు నిర్వహిస్తున్నారు. అడవి తల్లులను దర్శించుకుంటే చాలూ అంతా మంచే జరుగుతుందని భక్తుల విశ్వాసం.

# మట్టి అక్రమ దందా



కోనరావుపేట, ప్రభాతవార్త: మట్టి, మొరానికి డిమాండ్ పెరగడంతో ఇళ్ల నిర్మాణం, రోడ్డు నిర్మాణం, సైడ్ బర్మ్ కోసం, ప్లాట్ల క్రయ,విక్రయాల కోసం అత్యధిక వినియోగం ఉండడంతో అక్రమంగా తవ్వకాలను కొనసాగిస్తున్నారు. అధికార పార్టీకి చెందిన మండల నాయకుడి అండదండలతో మట్టి,మొరం వ్యాపారం మూడు టిప్పర్లు, ఆరు ట్రాక్టర్లుగా సాగుతోంది.

- గుట్టలు, చెరువు, కుంటలను తవ్వేస్తున్న వ్యాపారులు
- అధికార పార్టీ నాయకుడి అండతో సాగుతున్న మట్టి వ్యాపారం
- జోరుగా మొరం, మట్టి అక్రమ త్వకాలు
- అధికారులకు ముందే చెప్పమన్నా నాయకుడు
- అధికారుల కనుసన్నల్లోనేనా అక్రమ రవాణా
- చోద్యం చూస్తున్న అధికారులు



2లో..

## రైలు కిందపడి సిఆర్‌పిఎఫ్ జవాన్ మృతి

2లో...



కమలాపూర్, ప్రభాత వార్త: కమలాపూర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన తెప్ప శ్రావణ్ కుమార్ సిఆర్‌పిఎఫ్ జవాన్ శనివారం రాత్రి ప్రమాదవశాత్తు రైలు కింద పడి మృతి చెందాడు. శ్రావణ్ కుమార్ సిఆర్‌పిఎఫ్ జిడి 143 బెటాలియన్ జవాన్‌గా మణిపూర్ లో పనిచేస్తున్నాడు.

## బట్టీల్లో బంధీలవుతున్న కార్మికుల బ్రతుకులు

- పిచ్చుక గూళ్లను తలపిస్తున్న ఒరిస్సా కార్మికుల నివాస గృహాలు
- ఆరు గజాల గదిలో ఆరుగురికిపైనే జీవనం

పెద్దపల్లి, ప్రభాతవార్త: స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా... ప్రభుత్వాలు మారిన... పాలకులు మారిన... పేద ప్రజల బ్రతుకులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్న చందంగా కనిపిస్తుంది.



2లో..

# మట్టి అక్రమ దందా

మొదటి పేజి తురువాయి..





గత వారం రోజులుగా ఈ మట్టి, మొరం వ్యాపారం సాగుతున్న అధికారులకు తెలిసిన చోద్యం చూస్తున్నారు. అయితే అధికార పార్టీకి చెందిన నాయకుడి కనుసన్నల్లోనే ఈ వ్యాపారం తంతు కొనసాగుతుండడం, అధికారులకు చెప్పినంకే ఈ వ్యాపారం చేస్తున్నాని తెలపడం కొసమెరుపు. ఆయా గ్రామాల పరిధిలో గల రెవెన్యూ గుట్టలు, ప్రభుత్వ చెరువు,కుంటల్లో తవ్వకాలు చేపడుతున్నారు. పట్టపగలే యదేచ్ఛగా దందా కొనసాగిస్తున్నా, ఒత్తిళ్లు, ఇతర కారణాలతో అధికారులు అటు వైపు చూడడం లేదు. కోనరావుపేట మండలం మామిడిపల్లి, బావుసాయిపేట గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి,మొరం వ్యాపారం సాగుతోంది. మామిడిపల్లి గ్రామ శివారులో నీటితో ఉన్న చిన్నన్న,పెద్దన్న కుంటలో పట్టపగలే జేసీబీ,ట్రాక్టర్ల సహాయంతో మట్టిని తరలిస్తున్నారు. పుట్టల మల్లన్న నుంచి వేములవాడ మండలం హన్మాజిపేట గ్రామం వరకు ఉన్న తారు రోడ్డు సైడ్ బర్మ్ కోసం మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ఈ వ్యాపారానికి సదరు నాయకుడు అభివృద్ధి పనుల కోసం చేపడుతున్నామనడం విశేషం. అదేవిధంగా బావుసాయిపేట గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల వెనుక భాగంగా ఉన్న రెవెన్యూ గట్టును సైతం ఎక్స్‌కవేటర్ సహాయంతో తవ్వేస్తున్నారు. ఇదంతా అధికారులకు ముందే సమాచారం ఇచ్చి దందా సాగిస్తుండడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. ప్రతిపక్ష నాయకులు సైతం విలేకర్ల సమావేశాల్లో సైతం మట్టి వ్యాపారం పై మాట్లాడిన అధికారులు పట్టించుకునే వారే కరువయ్యారు. కోట్ల నిధులతో తారు రోడ్డు నిర్మాణం చేపట్టిన వ్యాపారి మట్టిని తరలించేందుకు భూగర్భ శాఖతో పాటు రెవెన్యూ శాఖ ఇతర శాఖల అధికారుల నుంచి అనుమతులు పొందాల్సి ఉండగా, అవేమి పట్టించుకోకుండా స్థానిక అధికార పార్టీ నాయకుడి అండ దండతో అక్రమ మట్టి వ్యాపారం సాగిస్తున్నాడు. అదేవిధంగా ప్రతి యేటా గ్రామాల్లో ఇండ్ల నిర్మాణాలు అధికంగా కావడం, వాటి బరంతి కోసం మట్టి, మొరం అవసరముండగా, అధికారులు అనుమతులు ఇవ్వాల్సి ఉండగా, వాటిని పట్టించుకోకపోవడంతో అక్రమ తవ్వకాలు చేస్తూ, ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతున్నారు. అడపడదప పోలీసులు మట్టి వ్యాపారానికి అడ్డుకట్టవేసేందుకు పట్టుకున్న వాటికి జరిమనాల కోసం రెవెన్యూ, మైనింగ్ శాఖల పంపించిన ఫైన్‌లు కట్టి, తిరిగి యదేచ్ఛగా వ్యాపారం కొనసాగిస్తున్నారు. మారమూల గ్రామాల నుంచి వ్యాపారం సాగిస్తుడడం, ఆటువైపు ఉన్నతాధికారులు రాలేదనే ధీమాతోనే ఈ దందాను కొనసాగిస్తున్నారు.ప్రకృతి ఇచ్చిన సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉన్నప్పటికి,వాటిని విస్మరించడమే కాకుండా ధ్వంసాలకు పాల్పడడం, భావి తరాలకు సంపద లేకుండా చేస్తున్నామని పర్యవరణ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్న పట్టించుకునే వారేలేకుండా పోయారు. ఇండ్ల నిర్మాణం కోసం మట్టిని,మొరం తరలిస్తుంటే, వాటిని పట్టుకోని హంగామ సృష్టించే అధికారులు మాత్రం గత వారం రోజులుగా ఎలాంటి అనుమతులు లేకుండా, యదేచ్ఛగా మట్టి,మొరం వ్యాపారం సాగిస్తున్న అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై పలు అనూమాలకు తావిస్తుంది. ఈ అక్రమ దందా పై తహసీల్దార్ విజయ్‌ప్రకాష్‌రావును వివరణ కోరగా మట్ట దందా కోసం ఎలాంటి అనుమతులు ఇవ్వలేదనీ, కుంట నుంచి మట్టిని తీసే విషయం తన దృష్టికి రాలేదన్నారు. అక్రమంగా మట్టిని తరలిస్తే విచారణ జరిపి, చర్యలు తీసుకుంటామన్నారు. అనుమతులు లేకుండా ఎవరూ మట్టిని తరలించిన ఉపేక్షించేది లేదన్నారు.

# రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

మొదటి పేజి తురువాయి..



**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించి తలనీలాలు, నిలువెత్తు బంగారం, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని తరించారు. స్వామివారి దర్శనానికి మూడు గంట సమయం పట్టింది. భక్తులకు ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# బట్టీల్లో బంధీలవుతున్న కార్మికుల బ్రతుకులు

మొదటి పేజి తురువాయి..

వివరాల్లోకి వెళ్తే... పెద్దపల్లి జిల్లాలోని రాఘవాపూర్, రంగాపూర్, రాంపల్లి, సుల్తానాబాద్ ఊరికి చివరన ఉన్న ప్రాంతాలలో ఇటుక బట్టీ వ్యాపారులు ఒరిస్సా రాష్ట్రం నుంచి వేలాది మంది చదువురాని అమాయకులను తీసుకు వచ్చి సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా కార్మికులను శ్రమదోపిడీకి గురి చేస్తున్నారు. ఇటుక బట్టీ వ్యాపారుల వ్యాపారం మూడు పువ్వులు... ఆరు కాయలుగా లక్షల రూపాయల లాభాలు గడిస్తున్నప్పటికీ ఇటుక బట్టీ వ్యాపారులు మాత్రం కార్మికుల పిల్లలకు కనీస మంచినీరు, విద్య, వైద్యం అందించడం లేదని స్పష్టంగా కనిపిస్తుంది. అదేవిధంగా గతంలో నిండు గర్భిణి అని చూడకుండా ఓ ఇటుక బట్టీ వ్యాపారి, సూపర్ వైజర్లు కలిసి ఇష్టం వచ్చినట్లు కొట్టి చంపారు. కొన్ని సందర్భాలలో వారి ఆరోగ్యం సహకరించకపోయిన వారిని భయబ్రాంతులకు గురి చేసి, అవసరమైతే ఇష్టం వచ్చినట్లు కొట్టి వారితో బలవంతంగా నిర్బంధ పనులు చేయించుకుంటున్నారు. దీంతో కొన్ని సందర్భాల్లో ఇటుక బట్టీలో పని చేస్తున్న కార్మికులు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు కొంత మంది పారిపోతుండటం జరుగుతంది. అంతేగాకుండా గతంలో కొన్ని సార్లు వందలాది మంది కార్మికులు విధులు బహిష్కరించి, సుల్తానాబాద్, పెద్దపల్లి చుట్టూ పక్కల పని చేసే కార్మికులు కాలి నడకన వచ్చి కలెక్టర్, పోలీసులకు వారిపై జరిగిన అనేక దాడులకు సంబంధించిన సమస్యలు విన్నవించుకున్నప్పటికీ కొద్ది రోజుల మట్టుకే వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కానీ పూర్తి స్థాయి న్యాయం జరగడం లేదని పలువురు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇన్ని సంఘటనలు జరిగినప్పటికీ ఏ ఒక్క ఇటుక బట్టి వ్యాపారిపై చర్యలు తీసుకోకపోవడంతో జిల్లా అధికారులపై సర్వత్రా విమర్శలు గుప్పుమంటున్నాయి. ఇప్పటికైనా అధికారులు ఒరిస్సా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి జీవన విధానం, పని చేసే ప్రాంతాలలో అధికారులు నేరుగా వెళ్లి సమస్యలు తెలుసుకుంటే కొంత వరకైనా వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పలువురు పేర్కొంటున్నారు. రాజ్యాంగంలో కార్మికుల పట్ల నిర్బంధం, మానభంగాలు, హత్యలు, వ్యక్తిగత స్వేచ్ఛలకు భంగం కలిగించినట్లయితే కఠిన చర్యలున్నప్పటికీ ఇటుక బట్టి వ్యాపారులపై ఏ ఒక్క రోజు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. దీంతో ఇటుక బట్టి వ్యాపారుల తీరుకు అడ్డు, అదుపు లేకుండా పోయింది. అంతేగాకుండా ఇటుక బట్టీ కార్మికులకు అమాయకత్వాన్ని ఆసరగా చేసుకున్న ఇటుక బట్టీల యాజమానులు కార్మికులకు చాలీచాలని వేతనాలు ఇవ్వడమే కాకుండా ఎంతో కష్టపడ్డప్పటికీ సరైన ఆహారం కూడా అందించడం లేదు. కార్మికుల శ్రమతో విలాసవంతమైన భవనాలు నిర్మించుకొని ఖరీదైన కార్లలో సుఖ వంతమైన జీవినాన్ని ఇటుక బట్టీ యాజమానులు కొనసాగిస్తూ, ఇటుక బట్టీ కార్మికులకు కుల్లిపోయిన కూరగాయలు, కోడి పేగులు మార్కెట్లో విక్రయిస్తూ యాజమానులు కార్మికులకు ఆహారంగా అందిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. అయితే ఇలా కలుషిత ఆహారం, మంచినీళ్లు తీసుకొని కార్మికులు అస్వస్థతకు గురవ్వడమే కాకుండా మృతి చెందిన సంఘటన ఇటీవల పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట గ్రామంలోని ఎంఎస్ఆర్ ఇటుక బట్టీ, రంగాపూర్‌లోని ఎస్‌విసి ఇటుక బట్టీలలో చోటు చేసుకుంది. కలుషిత ఆహారం తీసుకున్న 35 మంది ఒరిస్సా కార్మికులు అస్వస్థతకు గురి కాగా, ఆసుపత్రిలో చికిత్స అందిస్తుండగా, ఇద్దరి పరిస్థితి విషమించి, మృతి చెందారు. మృతి చెందిన వారిలో చంద్రశేఖర్ భారీహా (60) అనే వృద్ధుడు, లలితా మాజీ (26) అనే మహిళ ఉన్నారు. ఇంత పెద్ద సంఘటన జరిగినప్పటికీ సదరు ఇటుక బట్టీల యాజమానుల తీరు ఇప్పటికీ మారకపోవడం కార్మికులను ఆగ్రహానికి గురి చేస్తుంది. ఈ ఘటనలో ప్రభుత్వ అధికారులు కార్మికులను కలిసి, వారు నివాసముంటున్న ప్రదేశాలను సందర్శించి కంటి తుడుపు చర్యలు తీసుకోవడం కొసమెరుపు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, రెవెన్యూ, పోలీసు, కార్మిక శాఖ అధికారులు నిత్యం ఇటుక బట్టీ కార్మికులు నివసించే వాడల్లో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి, తగిన చర్యలు తీసుకోవాలని, కార్మికుల హక్కులకు భంగం కలగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.



## ప్రమాదవశాత్తు రైలు కిందపడి

# సిఆర్‌పిఎఫ్ జవాన్ మృతి





మొదటి పేజి తురువాయి..

కాగా శనివారం ప్రయాణంలో హసన్‌పర్తి మండలం కోమటిపల్లి గేట్ వద్ద కాలుజారీ ప్రమాదవశాత్తు రైలు కిందపడి మృతి చెందాడు. ఆదివారం శ్రావణ్ కుమార్ అంత్యక్రియలను గూడూరు గ్రామంలో నిర్వహించారు. ఆర్మీ అధికారిక లాంఛనాలతో పార్థివదేహం వద్ద కన్నీటి వీడ్కోలుతో పుష్పగుచ్ఛాన్ని పెట్టి నివాళులు అర్పించారు. అనంతరం అంత్యక్రియలు పూర్తి చేశారు. శ్రావణ్ కుమార్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు కలిచివేశాయి. శ్రావణ్ కుమార్ కు ఒక కూతురు, ఒక కుమారుడు కలరు. శ్రావణ్ కుమార్ మృతి వారి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు.

## సమస్యల వలయంలో ఎస్సీ బాలికల వసతి గృహం

*నర్సంపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*

నర్సంపేట ఎస్సీ బాలికల వసతి గృహంలో అనేక సమస్య లతో విద్యార్థులు విలవిలా డుతు న్నారని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య, ఏఐఎఫ్ డిడబ్ల్యూ, అఖిల భారత ప్రజాతంత్ర్య విద్యార్థి సమాఖ్య ఏఐఎఫ్‌డిఎస్ నాయకులు అన్నారు.ఆదివారం నర్సంపేటలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని సంద ర్శించారు.ఈ సందర్భంగా మహిళా సమైఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగాల రాగసుధ, ప్రజా సంఘాల నేతలు కొత్తకొండ రాజమౌళి, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మార్త నాగరాజు మాట్లాడుతూ బాలికల వసతి గృహంలో అనేక సమస్యలు తీష్టవేశాయని, బాత్రూమ్స్ సరిగా లేక బాలికలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రతి హాస్టల్లో ఒక దోబీని నియ మించాలని, అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్,కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు.

# ద్విచక్ర వాహనం పైనుంచి పడి ఒకరికి తీవ్ర గాయాలు

- బాధితున్ని తన కారులో ఆసుపత్రికి తరలించిన సారయ్యగౌడ్



కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త : కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రం నుంచి గంగారం పోయేదారిలో ఆదివారం ఒకరు ద్విచక్ర వాహనంపై నుంచి పడి కింద పడిపోయాడు. కాల్వశ్రీరాంపూర్ నుంచి తన కారులో పెద్దపల్లికి వెళుతున్న మాజీఎంపీపీ సారయ్యగౌడ్ గంగారం శివారిలో ద్విచక్ర వాహనము నుంచి కింద పడిపోయి తలకు గాయమై రక్తశ్రావంతో లేవలేని స్థితిలో ఉన్న బాధితున్ని సారయ్యగౌడ్ తన డ్రైవర్ సహాయంతో తన కారులో ఎక్కించుకొని కాల్వశ్రీరాంపూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మల్లయ్య అనుసతను టేకుమట్ల మండలం వేలిశాలకు చెందినవాడు కాగా గంగారం వైపు పోతుండగా ప్రమాదశాత్తు కింద పడిపోయాడు. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్ ఆసుపత్రికి తరలించి సంబంధిత డాక్టర్ ద్వారా ప్రథమ చికిత్స జరిపించి బాధితుని కుటుంబానికి సమాచారమిచ్చారు. అనంతరం పోలీసులకు తెలియజేయడంతో ఎస్సై ఓంకార్‌యాదవ్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ప్రథమ చికిత్స అనంతరం బాధితున్ని 108 ద్వారా మెరుగైన వైద్యం కోసం పెద్దపల్లి తరలించారు. ద్విచక్ర వాహనము నుండి పడ్డ మల్లయ్యను ఎవరు పట్టించుకోకపోవడంతో సారయ్యగౌడ్ తన సొంత వాహనంలో తీసుకొని ఆస్పత్రికి తీసుకురావడం పట్ల బాధిత కుటుంబ సభ్యులు సారయ్యగౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బాధితున్ని ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్న సారయ్యగౌడ్‌ను పలువురు అభినందించారు.

## నల్లగొండ నరసింహ స్వామి ఉత్సవ కమిటీలో ఇద్దరికి ఛాన్స్



మల్యాల, ప్రభాత వార్త: చొప్పదండి నియోజకవర్గం పరిధిలోని కొడిమ్యాల మండలం నల్లగొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ఉత్సవ కమిటీలో మల్యాల మండలానికి ఇద్దరికి అవకాశం దక్కింది. ఈ మేరకు రాష్ట్ర దేవదాయశాఖ కమీషనర్ నల్లగొండ ఆలయానికి ఉత్సవ కమీటిని 13 మంది సభ్యులతో నియామకం చేస్తూ ఆదేశాలు జారీ చేయగా అందులో మల్యాల మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి తోపాటు ముత్యంపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ లకి కమీటి సభ్యులుగా స్థానం కల్పించారు. మల్యాల మండలంకు చెందిన ఇద్దరికి నల్లగొండ ఆలయం ఉత్సవ కమీటిలో స్థానం కల్పించడం పట్ల చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు పార్టీ అధిష్టానానికి కాంగ్రెస్ శ్రేణులు కృతజ్ఞతలతో పాటు హర్షం వ్యక్తం చేశారు.

## సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎస్ఐ అశోక్ రెడ్డి



ఓదెల, ప్రభాత వార్త: ఓదెల మండలంలోని పలు గ్రామాలలో సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను పోత్కపల్లి ఎస్ఐ అశోక్ రెడ్డి ఆదివారం మండలంలో ఫిబ్రవరి 21 నుంచి 24వ తారీకు కొలనూర్, మడక, జీలకుంట గ్రామాలలో నిర్వహించబోతున్న సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యాల కొరకు జాతర నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జాతర భక్తుల సౌకర్యాల కొరకు ఏర్పాట్లపై నిర్వాహకులకు తగు సూచనలు సూచించారు. ఈ కార్యక్రమంలో జాతర నిర్వాహక చైర్మన్లు, కమిటి సభ్యులు, నాయకులు సామ ఢిల్లీ శంకర్, బైరి రవి, వివిధ గ్రామాల జాతర కమిటి నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అంజయ్య

అడ్డగూడూరు ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ జూనియర్ కళాశాల కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండలంలోని డి.రేపాక గ్రామానికి చెందిన చిప్పలపల్లి అంజయ్య ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం ఆ సంఘం అధ్యక్షుడు కొలిపాక మధు నియామక పత్రం అందజేశారు.

## యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక





నాగారం ప్రభాతవార్త: నాగారం మండల పరిధిలోని ఈటూర్ గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వంగూరి నరేష్, ప్రధాన కార్యదర్శిగా గోద దాటి సైదులు ఎన్నికైనట్లు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యల్మకంటి సోమయ్య తెలిపారు. ఉపాధ్యక్షులుగా కన్నెబోయిన లింగస్వామి, కారుపోతుల నరేష్, కార్యదర్శిగా కొడారి నరేష్, సహాయ కార్యదర్శిగా బొట్టు మధు, కోశాధికారిగా కొండ నరేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా వంగూరు కుమార్‌లు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారికి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ.. మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, జిల్లా అధ్యక్షులు చేవిటి వెంకన్నకి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుచ్చిబాబుకి, కాంగ్రెస్ పార్టీ జిలాలన నాయకులు చింతారెడ్డి రోజగోపాల్ రెడ్డికి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వేల్పుల రమేష్‌కి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగయ్యకి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్మకంటి సోమయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

## యాదగిరిగుట్ట డిపో నుండి జాతరకు తరలిన 60 బస్సులు



రాజాపేట ప్రభాతవార్త: మేడారం జాతర 2024 తెలంగాణ రాష్ట్ర మహాకుంభమేళా మన మేడారం మహా జాతర మొదలవుతున్న సందర్భంగా ఆదివారం నుండి 26వ తేదీ సోమవారం వరకు 9 రోజుల పాటు మహా వైభోగంగా జరుగుతున్నందున మేడారం జాతరకు యా దగిరిగుట్ట డిపో నుండి 60 బస్సులు, 160 మంది ఉద్యోగులు మేడారం జాతర కొరకు స్పెషల్ డ్యూటీ కొరకు వెళ్లుచున్నారని డిపో మేనేజర్ బి.శ్రీనివాస్ తెలిపారు. కావున 18వ తేదీ నుండి 26వ తేదీ వరకు 9 రోజుల పాటు డిపోలో మిగిలిన 30 బస్సులు మాత్రమే అందుబాటులో ఉంటాయని, కావున విద్యార్థులు, శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి దర్శనార్థమైన వచ్చే భక్తులు, పరిసర గ్రామ ప్రజలు ఈ వారం రోజుల పాటు తమ సహాయ సహకారాలను అందించాలని డిఎం శ్రీనివాస్ తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## చైర్మన్ మల్లేశం యాదవ్ తల్లికి నివాళులు అర్పించిన యాదవ సంఘం నాయకులు



ఓదెల, ప్రభాత వార్త: అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, ప్రముఖ సీనియర్ న్యాయవాది ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం చైర్మన్ మేకల మల్లేశం యాదవ్ తల్లి ఇటీవల మరణించగా ఆదివారం నిర్వహించిన దినకర్మకు మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకందారుల సంఘం మాజీ డైరెక్టర్ జంగం కొమురయ్య యాదవ్, కొండ రవి, అడ్వకేట్ శివ కృష్ణ యాదవ్, ఆవుల లక్ష్మీరాజం యాదవ్, బోయిని భూమయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బాక్సింగ్ పోటీల్లో సత్తా చాటిన జడ్‌పిహెచ్ఎస్ కనగర్తి విద్యార్థులు



ఓదెల, ప్రభాత వార్త: అంబేద్కర్ స్టేడియం వేదికగా జరిగిన బాక్సింగ్ అసోసియేషన్ పోటీల్లో కనగర్తిలోని దాసరి పద్మాహన్మయ్య జడ్‌పిహెచ్ఎస్ కి చెందిన విద్యార్థులు ఏకంగా ఎనిమిది మంది బంగారు పథకాలు సాధించి రాష్ట్ర స్థాయికి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాయిళ్ళ కళ్యాణి, పెండెం కావ్యశ్రీ, దామరిషి చరణి, వేల్పుల అక్షిత, కొలిపాక అక్షర, రాయిళ్ళ బాలరాజు, ఒల్లే అక్షయ్ కార్తీ, పెండెం పవన్ లు బంగారు పతకాలు సాధించారు. కాగా ఈనెల 21న బుధవారం హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో ఈ ఎనిమిది మంది విద్యార్థులు పాల్గొనబోతున్నారు. ఆటల్లో పిల్లల ప్రతిభ పట్ల ఎంఈవో రాజయ్య, పాఠశాల హెచ్ఎం రమేష్, పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో గాయపడ్డ యువకుడు మృతి



మల్యాల, ప్రభాత వార్త: కరీంనగర్ - జగిత్యాల మార్గంలోని రాజారం సమీపంలో శనివారం రాత్రి రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన పెరుగు శేఖర్ (26) అనే యువకుడు తలకు తీవ్రంగా గాయాలు కాగా కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా యువకుడు చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందినట్లు మల్యాల ఎస్ఐ అబ్దుల్ రహీం తెలిపారు. కాగా ఈ ప్రమాదంలో మద్దుట్ల గ్రామానికి చెందిన మరొక ద్విచక్ర వాహనదారుడు వెంగళ శివ కూడా గాయాలు కాగా ఆయన చికిత్స పొందుతున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.




# మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం

కోరుట్ల, ప్రభాతవార్త

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 320జీ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని స్థానిక లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల, కోటి నవదుర్గా ఆధ్వర్యంలో పట్టణంలోని సివిల్ ఆస ్పత్రిలో ఆదివారం నిర్వహించారు. క్లబ్ ఆధ్వర్యంతో ప్రతి రోజు సుమారు 150మందికి ఉచిత అల్పాహారం అందిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు వనపర్తి చంద్రమోహన్ తెలిపారు. ఉచిత అల్పాహారం అందివ్వడం వల్ల రోజు ఆస్పత్రికి వచ్చే వారు, అందులో అడ్మిట్ అయ్యే వారికి ఎంతో ఉపయోగంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరెండెంట్ వేముల సునీత, జిల్లా హంగల్ రిలీఫ్ కోర్ టీం సభ్యులు ఉషాకిరణ్,



ప్రముఖులు గుంటుక చంద్రప్రకాశ్-కవిత, అల్లాడి ప్రవీణ్, చాప కిశోర్, పోతని ప్రవీణ్, మ ంచాల జగన్, అల్లాడి శోభ, ప్రేమలత, శంకర్, రాంనారాయణ, శ్రీనివాస్, జక్కని ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సి.ప్రభాకర్ గ్రంథాలయంలో స్టడీ సెంటర్ ప్రారంభం



కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని సి.ప్రభాకర్ సా ్మరక గ్రంథాలయంలో స్టడీ సెంటర్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ సెంటర్‌కు సంబంధించి కరపత్రాలు, స్టిక్కర్లను మండల విద్యాధికారి గంగుల నరేశం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సి.ప్రభాకర్ గ్రంథాలయంలో పోటీల పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు, యువత కోసం స్టడీ సెంటర్ ప్రారంభించడం జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రుద్ర శ్రీనివాస్, గ్రంథాలయ గౌరవాధ్యక్షులు చెన్న విశ్వనాథం, అధ్యక్షుడు రాస భూమయ్య, నరేందర్, రామకృష్ణ, చింత భూమేష్, సుతారి రాములు, ముక్రం, రుద్ర నాగరాజు, అశోక్, గంగమణి, వెంకటేశ్వర్లు, ప్రకాష్, పాఠకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమిపూజ



కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని మాదాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ప్రజా ప్రతినిధులు అదివారం భూమిపూజ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సిసి రోడ్డు, మురికికాలువల నిర్మాణానికి ఈజీఎస్,ఎంపీటీసీ నిధులు నుండి రూ. 7.50 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఈ పనులను పూర్తి నాణ్యతతో త్వరగా పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ దారిశెట్టి లావణ్య,ఎంపీటీసీ చేపూరి కృష్ణారెడ్డి,పీఎసీఎస్ చైర్మెన్ గడ్డం అదిరెడ్డి,పీఎసీఎస్ వైస్ చైర్మెన్ పడాల లచ్చన్న ,బిఅర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్,మాజీ ఉపసర్పంచ్ గడ్డం మల్లారెడ్డి, దారిశెట్టి గణేష్,లింబాద్రి,నగేష్ తదితరులు

## అర్ఎంపీ వైద్యుడు పుస్తే మట్టేల అందజేత

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని పైడిమడుగు గ్రామనికి చెందిన మొలంగూరి లావణ్యకు మోహన్‌రావుపేట గ్రామ అర్ఎంపీ వైద్యుడు మడిశెట్టి ప్రభాకర్ 69వ, పుస్తే మట్టేలను అందజేశారు.లావణ్య కుటుంబ సభ్యులు మడిశెట్టి ప్రభాకర్ ను అభినందించారు.

## మాదిగ యువజన సంఘ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని అ ంబేడ్కర్‌నగర్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ మాదిగ యువజన సంఘ నూతన కమిటీ అరుంధతి భవన్‌లో ప్రమాణ సీ ్వకారం చేశారు. కమిటీ అధ్యక్షుడు శనిగారపు రాజేష్, ఉపాధ్యక్షుడు శనిగారపు నరేష్, ప్రధాన కార్యదర్శి మోర్తాడ్ రాజశేఖర్, కోశాధికారి చిట్యాల ప్రభాకర్‌లు ఎన్నిక కాగా ప్రమాణీ స్వీకారం చేపట్టి మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చిట్యాల శ్రీనివాస్, బాపురపు వెంకట్, లచ్చయ్య, లక్ష్మీనారాయణ, భూమయ్య, భాస్కర్, నడ్పిరాజం, లక్ష్మణ్, అశోక్, రాంబాబు, సంఘ నాయకులు పాల్గొన్నారు.



## కటుకం గణేష్‌కు జీర్డ్స్ సేవా పురస్కార్ అవార్డు ప్రధానం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త కటుకం గణేష్ జీర్డ్స్ సేవా పురస్కార్ అవార్డును వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మీనరసింహారావు చేతుల మీదుగా అందుకున్నారు. భీమారం మండలంలోని వెంకట్రావ్‌పేట్ గ్రామంలోని రెడ్డీస్ ఫంక్షన్ హాల్‌లో శనివారం జీర్డ్స్ స్వచ్ఛంద సంస్థ 17వ వార్షికోత్స వం సందర్భంగా జీర్డ్స్ సేవా పురస్కార్-2024అవార్డుల ప్రధానం జరిగింది. గణేష్ గత 17సంవత్స రాల నుండి రక్తదాన ఉద్యమాన్ని నడిపిస్తూ ఇప్పటి వరకు 4250మందికి రక్తదాతలతో రక్తం అందించినందుకు గానూ పురస్కార్ అవార్డు దక్కింది.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వేములవాడ రూరల్, ప్రభాత వార్త:

రుద్రవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003 - 2004 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ప్రధానోపాధ్యాయుడు చుక్కయ్యను విద్యార్థిని, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు చుక్కయ్య మాట్లాడుతూ... మీరు చేసే ఉద్యోగాలలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హిందీ ఉపాధ్యాయుడు అల్లకట్టు సత్యనారాయణకు సన్మానం



మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మహతి సాహితీ సంగమము ఆద్వర్యంలో హైదరాబాద్‌లో రవీంద్ర భారతిలో ఆదివారం నిర్వహించిన మాతృభాష-మనుగడ కవి సమ్మేళనంలో పట్టణానికి చెందిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రభుత్వ హిందీ ఉపాధ్యాయులు, జగిత్యాల జిల్లా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండి పరిషత్ టీఎస్.శ్రీరామచంద్ర మిషన్ హర్ట్ ఫుల నెస్ సంస్థ-హార్ట్ ఫుల్ టీచర్ గ్రహీత, కబీర్ సమ్మాన్ అవార్డు గ్రహీత, ఎర్త్ ప్రొటెక్షన్ అవార్డు గ్రహీత,సోషల్ స్ప్రెడ్ అవార్డు గ్రహీత, గురు రత్న సమ్మాన్ గ్రహీత, అంతర్ రాష్ట్రీయ రాష్ట్రీయ యోగ గౌరవ సమ్మాన్ గ్రహీత అఖిల భారతీయ కావ్య శిరోమణిసమ్మాన్ గ్రహీత, ముంశీ ప్రేమ్ చంద్ సాహిత్య రత్న సమ్మాన్ గ్రహీత అల్లకట్టు సత్యనారాయణను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ హాస్పిటల్‌లో పండ్లు పంపిణీ చేసిన లయన్స్‌క్లబ్ సభ్యులు



మెట్‌పల్లి - ప్రభాతవార్త :

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ పిడిజి ఎస్వి తపాడియా పుట్టినరోజు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు దొంతుల అంజనేయులు-అనురాధల పెళ్ళిరోజు సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్‌లో పెషెంట్లకు పండ ్లను ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు దొంతుల అంజనేయులు, క్యాషియర్ ఇల్లెందుల శ్రీధర్, జిఎల్‌టి వడ్డపల్లి శ్రీనివాస్, కొటగిరి తిరుమలచారి, నర్సి ంగరావు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ 1997-98 పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ 1997-98 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జిల్లా కేంద్రంలోని సంగీత్ బాంకెట్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పాఠశాలతో తమకున్న మధురానుభూతులను గుర్తు చేసుకొని ఉల్లాసంగా గడిపారు. గత 26 సంవత్సరాల క్రితం పాఠశాలలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సత్కరించారు. తమ బాల్యం నాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఒకరికొకరు తమ కుటుంబాల నేపథ్యాలను పరిచయం చేసుకొని ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఎస్.లక్ష్మి, ఎం. త్రిపుర, ఆర్.శోభరాణి, పి.విశ్వప్రసాద్, ఎ.నరేందర్, ఎ.ఆత్మ చరణ్‌రావు, నర్సయ్య, పి.కృష్ణప్రసాద్, మోతె ఉమాకాంత్, సిరిసిల్ల, రాజేంద్రశర్మ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థి లక్ష్మీకాంత్ మిమిక్రీతో ఆహుతులు అలరించారు.







## నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటాను

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**



**ధర్మపురి,ప్రభాతవార్త :**

ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యాలయంలోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల్నిర తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, కాంగ్రెస్‌పార్టీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి టికెట్ ఇవ్వాలని 13 రోజుల నుండి రిలే నిరాహార దీక్ష

**ధర్మపురి,ప్రభాతవార్త :**



పెద్దపల్లి పార్లమెంట్ నుండి బిజెపి పార్టీ తరపున తనకు టికెట్ ఇవ్వాలని కోరుతూ ధర్మపురికి చెందిన రాయుళ్ల రవికుమార్ గత 13 రోజుల నుండి రిలే నిరాహార దీక్ష చేస్తున్నాడు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి బిజెపిలో క్రీయాశీలకంగా పనిచేస్తున్నానని, బిజెపి పార్టీ ప్రచారంలో భాగంగా 2013లో ధర్మపురి నుండి జమ్మూ కాశ్మీర్ వరకు 2019లో రాష్ట్రంలోని అన్ని జిల్లాలో సైకిల్ యాత్ర చేశానని పేర్కొన్నాడు. పార్టీ పెద్దలు తనను గుర్తించి పెద్దపెల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో బిజెపి పక్షాన టికెట్ ఇవ్వాలని కోరాడు. ఈ సందర్భంగా బిజెవైఎం నాయకులు తనకు సంఘీభావం తెలిపారు.

## వైభవంగా మహాసౌరయాగ మహోత్సవం



**మేళ్లచెరువు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం త్రిచ మహాసౌరఅరుణ ద్వాదశావరణపూర్వక మహాసౌరయాగ మహోత్సవ కార్యక్రమాలు, హోమములు, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, హారతులు, సూర్యనమస్కారములు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, సీతాకుమారి, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సాయిగోపాలశర్మ, సాయిశర్మ, ప్రసాదాచార్యులు, మోహనకృషమాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆదమరిస్తే అంతే..

**కల్వర్టుపై సైడ్‌వాల్ నిర్మించరూ..**

**ప్రమాదాలు జరుగుతున్న వైనం**



**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

నిత్యం వాహనదారులతో, రైతులతో పాదచారులతో, విద్యార్థులతో రద్దీగా ఉండే డి 64 కాలువపై సైడ్ వాల్స్ లేకపోవడం వల్ల ప్రమాదాలు జరగడంతో పాటు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే సైడ్‌వాల్ నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని నల్లగుట్ట వద్ద జూనియర్ కాలేజి నుండి రైతు వేదిక వెళ్లే రోడ్డులో డి 64 కాలువపై నుండి నిత్యం వాహనాలు రాకపోకలు జరుగుతాయి. దగ్గరే జూనియర్ కాలేజి కూడా ఉండడంతో విద్యార్థిని, విద్యార్థులు, రైతులు నిత్యం ప్రయాణిస్తుంటారు. కల్వర్టుపై ఇరువైపులా సైడ్‌వాల్ లేకపోవడం వల్ల రాత్రి, పగలు వాహనదారులు ప్రయాణించేటప్పుడు కాస్త అదుపు తప్పినా కాలువలో పడె ప్రమాదం ఉందని వాహనదారులు, రైతులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి కాలువ కల్వర్టుపై సైడ్ వాల్ నిర్మించాలని కోరుతున్నారు.

## సింగపూర్ తెలుగు సమాజం కార్యవర్గ సభ్యునిగా బైరి రవి నియామకం



**కొడిమ్యాల,ప్రభాతవార్త :**

సింగపూర్ తెలుగు సమాజం (ఎస్‌టిఎస్) కమిటీలో కార్యవర్గ సభ్యునిగా, బైరి రవిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కొడిమ్యాల వాస్తవ్యులు అయిన బైరి రవి గత 23 సంవత్సరాల నుంచి సింగపూర్‌లో ఉంటూ తెలుగు వారి కోసం తన సహాయ సహకారాలు అందిస్తూ ఉన్నారు. అతని సేవాను గుర్తించి, సింగపూర్ తెలుగు సమాజంలో కమిటీ కార్యవర్గ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బైరీ రవి మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన ఎస్‌టిఎస్ అధ్యక్షులు బొమ్మ రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాక్షులు శ్రీనివాస్‌రెడ్డి, జ్యోతిష్కర్, నగేష్, మల్లిక్ కార్యవర్గ సభ్యులు బోయిని సమ్మయ్య, జిత్తు, రమణ, చంద్రా, రామ్‌రెడ్డి, ప్రసాద్ సభ్యులందరికీ బైర రవి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెన్స్‌ఆఫ్ హానర్ అవార్డ్ అందుకున్న డాక్టర్ హరికృష్ణగౌడ్



**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన డాక్టర్ తండు హరికృష్ణగౌడ్ పెన్ ్స ఆఫ్ హానర్ అవార్ ్డ అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ హరికృష్ణ గౌడ్ మాటా ్లడుతూ తాను రచించిన ఎవాల్యుయేటింగ్ ఫ్యాక్టర్స్ ఎఫెక్టింగ్ యూజ్ ఆఫ్ మెడికల్ డయాగ్నస్టిక్స్ ఎక్విప్‌మెంట్ ్స అనే పుస్తకానికిగాను ప్రశాస్ పబ్లికేషన్ హైద్రాబాద్ నుండి పెన్ ్స ఆఫ్ హానర్ అవార్ ్డ పొందినట్లు తెలిపారు. ఈ పుస్తకంలో డయాగ ్నస్టిక్స్ సంబంధించిన పరికరాలు, వాటి యొక్క పనితీరు, ల్యాబ్ మిషనరీ క్వాలిటి కంట్రోల్స్ ద్వారా రక్త పరీక్షల్లో వచ్చే కచ్చితత్వం గురించి క్లుప్తంగా వివరించినట్లు తెలిపారు. మెడిసిన్ విద్యార్థులకు ఈ పుస్తకం బాగా ఉపయోగపడుతుందన్నారు. త ్వరలో ఈ పుస్తకం అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లలో రిలీజ్ చేస్తాననా ్నరు. హైద్రాబాద్‌లోని ట్యాంక్‌బండ్ మోక్ష గార్డెన్స్ నందు ఆదివారం ఈ పుస్తకాన్ని ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ కా ర్యక్రమంలో పలువురు పబ్లిషర్స్, డాక్టర్లు, ఆయా యూనివర్సిటీల వైస్ ఛాన్స్‌లర్లు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.


# టాలెంట్ టెస్ట్‌లను సద్వినియోగం చేసుకోవాలి

<u>*మిర్యాలగూడ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*</u>

విద్యార్థులు టాలెంట్ టెస్ట్‌లను సద్వినియోగం చేసుకోవాలని మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ డబ్బీకార్ మల్లేష్, టూటౌన్ ఎస్ఐ కృష్ణయ్యలు కోరారు. అదివారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటి అధ్వర్యంలో బకాల్‌వాడ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్‌టెస్ట్ ప్రశ్నపత్రాలను వారు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారంతో పాటు విద్యార్థులను చైతన్యపర్చేలా ప్రతి ఏటా వార్షిక పరీక్షలు నిర్వహించడం పట్ల ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులకు అభినందనలు తెలిపారు. వార్షిక పరీక్షల పట్ల భయం వీడేలా ఎస్ఎఫ్ఐ ప్రతి ఏడాది నిర్వహిస్తున్న మోడల్ టెస్ట్‌లకు హాజరైన విద్యార్థులకు తమ ప్రతిభ బేరీజు వేసుకోవాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్రా సైదానాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా 1500మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో కెవిఎన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ కిరణ్‌కుమార్, యుటిఎఫ్ బాధ్యులు శ్రీనివాసచారి, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు జగన్, వదూద్, సుమన్, ప్రసన్న, నగపుష్పా, అఖిల్, అనిల్, సాయి, సమీర్, రవి, జగదీష్, యశ్వంత్, రాఖీ తదితరులు పాల్గొన్నారు. వాడపల్లిలో..

ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో నిర్వహిస్తున్న టాలెంట్‌టెస్ట్ ప్రశ్నపత్రాలను అదివారం వాడపల్లి ఎస్ఐ ఇరుగు రవికుమార్ అవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షలకు ముందుగా



ఎస్ఎఫ్ఐ మోడల్‌టెస్ట్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, శ్రీనునాయక్, వినోద్‌నాయక్, పాపానాయక్, దయానంద్, బాలు, చంద్రశేఖర్, సత్యనారాయణ, సందీప్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

<u>*నందిపాడ్(మిర్యాలగూడ,రూరల్),ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*</u>

ఉచిత వైద్య సేవల శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) అన్నారు. అదివారం మిర్యాలగూడ పట్టణ సమీపంలోని నందిపాడ్‌లో స్టార్ హాస్పిటల్ హైద్రాబాద్ వారిచే ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని అయన ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ కార్పొరేట్ వైద్యం భారంగా మారిన పరిస్థితిలో స్టార్ అసుపత్రి వైద్యులు నేరుగా గ్రామాలకు వచ్చి ఉచిత వైద్య పరీక్షలు చేయడం అభినందనీయమన్నారు. పేదలు, రోగులు వైద్య సేవలు అందిపుచ్చుకొని అరోగ్యవంతులుగా జీవించాలని కోరారు. కార్పొరేట్ వైద్య సంస్థలు మారుతున్న జీవన విధానం, అహారపు అలవాట్లు, ప్రబలుతున్న రోగాలపై ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యవంతులను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్, వార్డు ఇంచార్జి నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ



శ్రీనివాస్‌రెడ్డి, చెరుకూరి కోటేశ్వర్‌రావు(కోటి), దుర్గా, వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మై హోం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

<u>*మఠంపల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*</u>

మై హోం సిమెంట్ పరిశ్రమ ఆధ్వర్యంలో మండలంలోని చౌటపలి ్ల గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని సంస్థ ప్రెసిడెంట్, యూనిట్ హెడ్ ఎన్.శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మై హోం సిమెంట్ పరిశ్రమ ఆధ ్వర్యంలో సిఎస్ఆర్ కార్య క్రమాల్లో భాగంగా ప్రతి ఏటా పరిశ్రమ పరిధిలోని గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని అదేవిధంగా ఆయా గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు తమ వంతు కృషి చేస్తునా ్నమని ఆయన తెలిపారు. వైద ్యశిబిరంలో అధిక రక్తపోటు, మధుమేహం, గుండె, మూత్రపిండాలు, స్త్రీలకు సంబంధించిన వ్యాధులు, చిన్న పిల్లలకు వచ్చే వివిధ రకాల వ్యాధులకు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి సుమారు 650 మందికి ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేసినట్లు డాక్టర్లు తెలిపారు. వైద్యపరీక్షలు నిర్వహించిన డాక్టర్లు అశోక్‌కుమార్ ఎండి, జనరల్ మెడిసిన్, డాక్టర్ సౌజన్య, గైనకాలజిస్ట్, డాక్టర్ పార్థు, పిడియాట్రిక్, పరిశ్రమ వైద్యాధికారి డాక్టర్ సాయికిరణ్, పరిశ్రమ అధికారులు, సంస్థ అడ్వయిజర్



జగనా ్నథరావు, ఏజిఎం శ్రీనివాస్, హెల్త్ ఆఫీసర్ శ్రీను, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎంపిటిసి సైదారాణి, వెంకటనారాయణ, మాజీ సర్పంచ్ కృ ష్ణవేణి నరేష్, మాజీ జడ్‌పిటిసి సింగారపు అరుణ సైదుల, రాంరెడ్డి

## వసతి గృహాల విద్యార్థినిల మృతి విచారకరం

<u>*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*</u>

ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతిగృహాలలో విదా ్యర్థినిలు మృతి చెందటం విచారకరమని బిఎస్పీ హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జ రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. ఆయన ఆదివారం నేరేడుచర్లలో మాట్లాడుతూ గత రెండు వారాలో ్ల సాంఘిక సంక్షేమ వసతిగృహాలలో నలుగురు విదా ్యర్థులు మృతి చెందారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యాశాఖ, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నారని ఒక్కసారి వసతిగృహాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని కో రారు. విద్యార్థుల మృతిపట్ల వసతిగృహాల సిబ్బంది ఆందోళన చెందుతున్నారన్నారు. విద్యార్థులు మనోవేదనతో ఆత్మహత్యలు చేసుకుంటుంటే మేధావులు, ప్రజాసంఘాలు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఎంతో భవిష్యత్ ఉన్న విద్యార్థులు మృతి చెందటం పట్ల తల్లిదండ్రులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు జిలకర రామస్వామి, అమరవరపు వెంకటేశ్వర్లు తదితరులున్నారు.



# శాంతిభద్రతలు పరిరక్షించాలి ఎమ్మెల్యే బిఎల్అర్



<u>*మిర్యాలగూడ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*</u>

మిర్యాలగూడ నియోజకవర్గంలో శాంతిభద్రతల పర్యవేక్షణకు పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) కోరారు. మిర్యాలగూడ డిఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్‌రాజును అదివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో జరుగుతున్న దొంగతనాలపై నిఘాతో పాటు గంజాయి రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దాలన్నారు. గంజాయి సరఫరా అమ్మకాల వెనుక ఎంతటి వారున్న ఉపేక్షించవద్దన్నారు. పోలీస్ చర్యలపై రాజకీయ ప్రలోభాలు ఉండబోవని పోలీసులకు పూర్తిగా సహకరిస్తామన్నారు. డిఎస్‌పి రాజశేఖర్‌రాజు మాట్లాడుతూ ప్రజలు ప్రజాప్రతినిధులు పోలీస్ ఉద్యోగ సిబ్బంది సహకారంతో పటిష్ట బందోబస్తు రక్షణ చర్యలు చేపడుతామని పేర్కొన్నారు. అయన వెంట పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ దేశిడి శేఖరెడ్డి, గోదాల జానకిరాంరెడ్డి, సిద్దునాయక్, ఇంద్రకుమార్, వెంకటేష్‌గౌడ్‌లున్నారు.

# దీర్ఘకాలిక వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



<u>*మిర్యాలగూడ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*</u>

దీర్ఘకాలిక వ్యాధుల పట్ల రోగులు అప్రమత్తంగా ఉండాలని జనవిజ్ఞానవేదిక ప్రతినిధులు రమణారెడ్డి, అమరయ్యలు పేర్కొన్నారు. అదివారం జెవివి మిర్యాలగూడ కమిటి అధ్వర్యంలో ఫిట్స్, పక్షవాతం, బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్య పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యూరో ఫిజిషియన్ డాక్టర్ గోపాలం శివన్నారాయణ, కోమలి, దాతలు డాక్టర్ రాజు, డాక్టర్ చక్రవర్తి, వాలంటీర్లు బివి రంగారెడ్డి, అక్కయ్యబాబు, నక్క శ్రీనివాస్, శోభ, వేదశ్రీ, వెంకటేశ్వర్లు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## మంచాల వారి వివాహానికి పలువురు హాజరు

<u>*రాజాపేట ప్రభాతవార్త:*</u>

మండల కేంద్రానికి చెందిన ప్రముఖ నాయకులు, వ్యాపారవేత్త మంచాల భద్రయ్య కవిత దపంతుల చిన్న కుమారుడు మంచాల ప్రణయ్ సుస్మితల వివాహానికి పలువురు ప్రముఖులు హాజరై ఆశీర్వదించారు. ఆదివారం పటాన్ చెరువు వంకర్ పల్లి ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడులకు బంధువులు, కులస్తులు, కుటుంబ పెద్దలు, నాయకులు, ఆప్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిసీల దశబ్దాల చిరకాల వాంచను నెరవేరుస్తున్న ప్రభుత్వం

**- బిసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు**

**- సిరిసిల్లలో స్వీట్లు పంపిణీ చేసుకున్న బిసీ నాయకులు**



సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త ః

బిసీల దశబ్దాల చిరకాల వాంచను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేస్తుందని బిసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిది పర్శ హన్మాండ్లు అన్నారు. తెలంగాణలో బిసీ గణన చేయాలని అసెంబ్లీలో తీర్మాణం చేయడం పట్ల ఆదివారం సిరిసిల్లలో బిసీ సంక్షేమ సంఘం ఆద్వర్యంలో బిసీ నేతలు ఒకరికొకరు స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్బంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ బిసీ కులగణనతో రాష్ట్రంలో బిసీలకు రాజ్యాదికారం సాకారం అవుతుందన్నారు. బిసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రబాకర్ గౌడ్ బిసీల దశాబ్దాల కళ అయిన బిసీ కులగణ చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం పక్షాన అసెంబ్లీలో తీర్మాణం ప్రవేశపెట్టడం గొప్ప విషయమన్నారు. గతంలో బిసీ కులగణన చేపట్టకపోవడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని హన్మాండ్లు అన్నారు. భవిష్యత్తులో బిసీలకు అన్యాయం జరగవద్దంటే సామాజిక న్యాయం జరగాలంటే బిసీ కులగణన జరిగి తీరాల్సిందేనని ఆ తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలన్నారు. 42 శాతం రిజర్వేషన్లు బిసీలకు స్థానిక సంస్థల్లో అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. బిసీలకు మంచి చేస్తే స్వాగతిస్తామని కీడు చేస్తే అన్యాయం చేస్తే ఆ పార్టీలను ఎండగడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొనే ఎల్లప్ప, తడుక కమలాకర్, సామల తిరుపతి, నల్ల శ్రీకాంత్, గాజుల సాగర్, అన్నల్దాసు బాను, అల్లె బాల్‌రాజు, మార్గం లక్ష్మన్, బచ్చు ప్రసాద్, దవ్వాల కొండయ్య, చిందం శ్రీద్, బిట్ల రాఘవులు, వెంగల ప్రమోద్, ఇల్లంతకుంట తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## వికలాంగులకు వీల్‌చైర్స్ పంపిణీ



రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన సింగరేణి కార్మికుడు రేండ్ల కుమారస్వామి ఇద్దరు వికలాంగులకు తన సొంత ఖర్చులతో బ్రేక్ వీల్ చైర్,అలయ్‌వీల్ చైర్ లను అందజేసి మరోసారి మానవత్వం చాటుకున్నాడు.కల్వచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని గోకుల్‌నగర్ కు చెందిన కొయ్యడ కిష్టయ్య కుమారుడు అనిల్,గంగినేని చంద్రయ్య కుమారుడు పవన్ కుమార్ వీరిద్దరు చిన్ననాటి నుండే నడవలేని పరిస్థితులో ఉన్నారు.ఇట్టి విషయాన్ని సామాజిక సేవా తత్వం కలిగిన రేండ్ల కుమారస్వామికి స్థానికులు తెలిపారు.అప్పటికే ఎన్నో సమాజ సేవలు చేస్తున్న అతను వెంటనే స్పందించి ఇరవైవేల రూపాలు విలువ చేసే వీల్‌చైర్ల ను వికలాంగులకు అందించి వారికి ధైర్యాన్ని నింపి అండగా ఉంటానని భరోసా ఇచ్చాడు.ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ గ్రామంలో తన దృష్టికి వచ్చే ప్రతి సమస్య పరిష్కారానికి శయశక్తులా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కొయ్యడ కొమురయ్య,గడ్డి మల్లయ్య,బొబ్బిలి మోహన్,కొయ్యడ సంపత్,జంగిలి కుమార్,శీలం లచ్చయ్య,జగ్గయ్య,జగన్,సూర్యం,రాము,శ్రీనివాస్,కిరణ్,స్వామి,కుమార్ పాల్గొన్నారు.

# సాగర్ నీటిని విడుదలచేసి సాగు, త్రాగు నీటి సమస్యను పరిష్కరించాలి

## మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు



*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

సాగర్ ప్రాజెక్ట్ నుండి నీటిని విడుదల చేసి సాగు, త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక బిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో మండల, పట్టణ బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఏరా ్ప టుచేసిన విలేకరుల సవ ూవేశ ్ంలో మాట్లాడారు. ప్రస్తుత ఆయక ్ట్టులో యాసంగి పంటలు సాగుచేసి ఎండిపో్తున్న వరిపంటను రక్షించాలని కోరారు. సాగునీరు లేక రైతులు ఇబ్బంది పడుతుంటే గ్రామాలలో త్రాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోజురోజుకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున రానున్న కాలంలో నీటి ఎద్దడి మరింత తీవ్రత అయ్యే ప్రమాదం ఉందని, తక్షణమే సాగర్ నీటిని విడుదల చేయాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సాగర్ డ్యాంలో డెడ్ స్టోరేజీలో నీరు ఉన్న సమయంలోకూడా యాసంగి పంటకు విడతలవారీగా నీటిని విడుదల చేసి రైతులకు అండగా నిలిచిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీటిపారుదలశాఖ మంత్రిగా ఉన్నందున సాగర్ నీటిని విడుదల చేయించి రైతులను ఆదుకోవాలన్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోతున్నందున గతంలో విడుదల చేసిన విధంగానే సాగర్ నీటిని విడుదల చేసి గొలుసుకట్టు కాలువల ద్వారా చెరువులను నింపాలన్నారు. వ్యవసాయానికి ఇచ్చే విద్యుత్ లో వోల్టేజిగా సరఫరా కావడం, దీనికితోడు భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో మోటార్లు కాలిపోయి రైతులు కష్టాలు పడుతున్నారన్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున వారితో మాట్లాడి ఆల్‌మట్టి డ్యాంనుండి దిగువకు నీటిని విడుదల చేయించి అన్నదాతలకు అండగా నిలవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రైతుబంధు మొత్తం విడుదల చేయాలని కోరారు. వ్యవసాయాధికారులతో సర్వే చేయించి ఎండిపోయిన వరిప ంటకు నష్టపరిహారం చెల్లించాలని, సాగులో ఉన్న వరిప ంటకు నీరు విడుదల చేసి రక్షించాలని డిమాండ్ చేశారు. సాగు, తాగునీరు విడుదల చేయకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణమే సాగునీటిని విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు చిత్తలూరు పెదసైదులు, తెల్లబోయిన లింగయ ్య, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు కొణతం లచ్చిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఇనపాల పిచి ్చరెడ్డి, శ్రీనునాయక్, బాలునాయక్, హేమ్లనాయక్, శంకర్‌నాయక్, రాము పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బీమా డబ్బులు అందజేత



తిమ్మాపూర్,ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తూలాపూర్ శ్రీసాయి పురుషుల పొదుపు సహకార సంఘం సభ్యులు రేగుల రాజయ్య ఇటీవల మరణించగా పురుషుల పొదుపు సహాకారసమితి నుండి మంజూరైనా అభయ విపత్ ఆర్థిక సహాయం 70,000రూ.ల నగదును వారి కుటుంబ సభ్యులకు సమితి అద్యక్షులు కరివేద సతీష్‌రెడ్డి,శ్రీసాయి పురుషుల పొదుపు సంఘం నూస్తులాపూర్ అద్యక్షులు కొంటు రవిందర్ సంయుక్తంగాఅందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యక్షులుపెద్దపల్లి మహేష్,సభ్యులు మాడిశెట్టి నర్స య్య,వంగాల బిజేందర్ రెడ్డి,దేవాసాని సంపత్,సయ్యద్‌షఫీయుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బ్లాక్‌బెల్ట్‌లో ఇరువురికి డిగ్రీలు ప్రధానం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



కియో జపాన్ షాటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన పరీక్ష విభాగంలో గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన ఇరువురు వ్యక్తులు బ్లాక్‌బెల్ట్ డిగ్రీలు పొందారు. మర్గల బుచ్చిబాబు బ్లాక్‌బెల్ట్ 4వ డిగ్రీ, ముద్రకోళ్ల అంజనేయులు బ్లాక్‌బెల్ట్ 1వ డిగ్రీలు సాధించారు. కియో జపాన్ షాటోకాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వాహకులు మొహమ్మద్ జహంగిర్ బ్లాక్‌బెల్ట్ 7వ డిగ్రీ ఆసియ జడ్జి వీరికి బ్లాక్‌బెల్ట్ సర్టిఫికెట్స్‌లను అందచేశారు. కరాటేలో బ్లాక్‌బెల్ట్‌లు సాధించిన వీరిని పలువురు అభినందించారు.

# బంజారా సేవాసంఘం ఆధ్వర్యంలో ఎస్ఐకు సన్మానం

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*



నేరేడుచర్ల ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రవీందర్‌నాయక్‌ను ఆదివారం ఆల్ ఇండియా బంజార సేవాసంఘం ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంత్ సేవాలాల్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజార సేవాసంఘం జిలా ్ల ప్రధాన కార్యదర్శి రమావత్ నరినాయక్, మార్కెట్ మాజీ డైరెక్టర్ బానోతు బాలునాయక్, నియోజకవర్గ ఎస్టీసెల్ అధ్యక్షుడు లావుడ ్య శ్రీనునాయక్, మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు మాలోతు శంకర్‌నాయక్, గిరిజన శక్తి కార్యదర్శి ధీరావత్ శివనాయక్, హేమ్లానాయక్, రమావత్ కోటి, సందీప్, బానోతు నాగు, మాళోతు నాగు, వాగ్యినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జాతరకు వెళ్లే భక్తుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు షెల్టర్, బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే





**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ కుంభ మేళ మేడారం శ్రీసమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే భక్తులకు గోదావరిఖనిలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. గోదావరిఖని బస్టాండ్ ఆవరణలో మేడారం జాతరకు వెళ్లే భక్తుల కోసం టిఎస్ఆర్‌టిసి ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు షెల్టర్‌తోపాటు లహరి బస్సులను డిపో మేనేజర్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం నూతన బస్సును ఎమ్మెల్యే స్వయంగా డ్రైవింగ్ చేస్తూ గోదావరి నది వంతెన వద్ద జరిగే సమ్మక్క జాతర ప్రాంగణం వరకు నడుపుకుంటూ వెళ్లారు. అనంతరం అక్కడ జరిగే అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. జాతర సమీపిస్తున్న తరుణంలో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్, డ్రైవర్లు, కండక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, పోలీస్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వినోదం పేరుతో మాయజాలం


**- బాల్ గేమ్‌ల పేరుతో జూదం..?**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో వినోద పేరుతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ మాయజాలంలా కొనసాగుతుందని ఆరోపణలు వస్తున్నాయి. బాల్ గేమ్ పేరుతో కూడా మినీ జూదం నడుస్తుంది. వంద రూపాయలకు మూడు బాల్స్ ఇస్తూ, కొంత దూరంలో ఏర్పాటు చేయాలని గ్లాస్‌లను పడగొడితే వంద రూపాయలకు రెండు ఇస్తామంటూ పిల్లలను పెద్దలను జూదానికి గురి చేస్తున్నారు. ఇంత బహిరంగంగా జరుగుతున్న ఈ ఆట ఏ అధికారి పట్టించుకోకపోవడం గమనార్హం. ఎంట్రెన్స్ పేరుతో అధికంగా టికెట్ ధరలను వసూలు చేయడం, మోటార్ స్టాండ్, కారు స్టాండ్ పేరుతో దోపిడీ గురి చేస్తున్నారు. గతంలో అయితే చాలా మంది యువకులను లక్షల రూపాయలు జూదానికి గురి చేసిన బాల్ గేమ్ అప్పుడప్పుడు అత్యంత రహస్యంగా జరుగుతున్నట్లు సమాచారం. విద్యార్థులను, పిల్లలను వినోదం పేరుతో ఎగ్జిబిషన్ ప్రదర్శన నిర్వహించి, అందులో ఇలాంటి మాయజాలం ద్వారా జేబులు కాలి చేసే సంఘటనల పట్ల పలువురు నిరసన వ్యక్తం చేస్తున్నారు. గోదావరిఖనిలోని ఈ ఎగ్జిబిషన్‌ను గత 20 సంవత్సరాలుగా ఒకే వ్యక్తి నిర్వహించడం వల్ల అందరిని మచ్చిక చేసుకొని ఈ వ్యవహారం నడిపిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు ఈ విషయంపై స్పందించాలని పలువురు కోరుతున్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన

**- రేనే ఆసుపత్రి వైద్యులచే శిబిరం**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలో వాణినగర్ పద్మశాలి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా ఇందులో కరీంనగర్ రేనే ఆసుపత్రి వైద్యులు హాజరుకాగా ప్రజలు భారీగా తరలివచ్చారు.పలువురు వైద్యులు వివిధ రుగ్మతల బాధితులను పరీక్షించి మందులను ఉచితంగా అందించారు.ఈ సందర్భంగా ఆ సేవా సమితి అధ్యక్షులు కొక్కుల ప్రభాకర్ వైద్యులకు, హాజరైన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలకు సేవచేయడమే లక్ష్యంగా వాణినగర్ పద్మశాలి సేవా సమితిని ఏర్పాటు చేయడం జరిగిందని సభ్యుల సంపూర్తి సహకారంతో తొలిగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం సక్సెస్ అయ్యిందన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వాసం రఘుకుమార్, కోశాధికారి జుంజురు శ్రీహరి,ఉపాధ్యక్షులు నరేంధర్, డైరెక్టర్లు శ్రీనివాస్, ఊరేడి భాస్కర్, సురేష్, రాజేంధర్, చెన్న రఘు, రవి, చెన్న చంద్రయ్య, రవీంధర్, ఎగనందుల నగేష్, అనురాధ,సేవా సమితి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రాణాలు పోతేనే స్పందిస్తారా

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతేనే స్పందిస్తారా అంటే అవును అనే విధంగా ఉంది ఆర్ అండ్ బి ఆధికారుల తీరు. ఇందుకు నిదర్శనం గోధూర్ నుండి ఇబ్రహీంపట్నం మండల కేంద్రం మీదుగా వర్షకొండకు వెళ్ళే 11కిలోమీటర్ల సింగల్ తారు రోడ్డును 2015లో 10కోట్ల వ్యయంతో డబుల్ రోడ్డుగా మార్చారు. గతంలో కురిసిన భారీ వర్షాలకు రోడ్డు అక్కడక్కడ ధ్వంసం కాగా రూపాయలు ఒక లక్షతో 2022లో ప్యాచ్‌వర్క నామమాత్రంగా చేశారు. అలాగే 2023లో ప్యాచ్‌వర్క్ చేయకుండా కంకర వేసి వదిలివేయడంతో రోడ్డు పూర్తిగా గుంతలగా ఏర్పడి ప్రమాదకరంగా మారింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డు వెంట నిత్యం చిన్న వాహనాలతో పాటు భారీ వాహనాలు వందల సంఖ్యలో రాకపోకలు కొనసాగిస్తుంటాయి. రాత్రి వేళలో ఈ తారు రోడ్డుపై ప్రయాణించే వాహన చోదకులు రోడ్డును అంచనా వేయకుండా ప్రయాణిస్తే ప్రమాదాల బారిన పడే అవకాశం లేకపోలేదు. గోధూరు నుండి మండల కేంద్రానికి వాహనంలో వెళ్ళాలంటే ఆరు కిలోమీటర్ల ప్రయాణానికి ఆరగంట పడుతుంది అంటే రోడ్డు ఎలా ఉందో అంచనా వేయవచ్చు. కొన్నిచోట్ల రోడ్డు మరి ప్రమాదకర మార్గంగా మారడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధితా శాఖాధికారులు తారు రోడ్డుపై ఉన్న ప్యాచ్‌వర్క్‌ను నాణ్యతతో కూడిన పనులతో చేయించి ప్రయాణీకులకు ఇబ్బంది కలగకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.



**త్వరలోనే పనులు చేపడుతాం : ఆర్ అండ్ బి ఏఈ వేణు**

పై విషయమై ఆర్ అండ్ బి ఏఈ వేణును వివరణ కోరగా త్వరలోనే ఫీవర్ ప్యాచ్ వర్క్ చేపతామని, గతంలో చేసిన పనులు వర్షాల వల్ల ధ్వంసం అయ్యాయని త్వరలోనే రూ.20లక్షలతో ఫీవర్ ప్యాచ్ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా పౌర సంబంధాల అధికారిగా వంగరి శ్రీధర్



**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త** : రాజన్న సిరిసిల్ల జిల్లా పౌర సంబందాల అధికారిగా వంగరి శ్రీదను నియమిస్తూ సమాచార పౌర సంబందాల శాఖ ప్రత్యేక కమిటీ కమిషనర్ ఎం హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బాగంగా జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లా డిపిఆర్‌ఓగా ఓడిపై విధులు నిర్వహిస్తున్న శ్రీదర్‌ను జిల్లాకు బదిలీ చేశారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన డిపిఆర్‌ఓ మామిండ్ల దశరథం సమాచార శాఖ హెడ్ ఆఫీస్‌కు బదిలీ అయిన సంగతి తెలిసిందే.

# నేడు మంథనిలో కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజావాణి

**మంథని - ప్రభాతవార్త:** మంథని డివిజన్ ప్రజల సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్‌ఖాన్ ఆధ్వర్యంలో నేడు మంథని తాహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం ఉదయం 10.30గలటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఈ ప్రజావాణి కార ్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా సోమవారం జిల్లా కేంద్రలలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతుందని పేర్కొన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మంథని డివిజన్ ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆ ప్రకటనలో కోరారు.

# పదవులు పోయిన... బోర్డు మారలే



**చందుర్తి, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు పదవీ కాలం ఫిబ్రవరి ఒకటవ తేదీతో ముగియగా, చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్ పేర్ల పట్టికను అధికారులు నేటికి తొలగించలేదు. గ్రామ సర్పంచ్‌ల పదవీ కాలం 20 రోజుల కింద పర్తి కాగా, గ్రామాలకు ప్రత్యేక అధికారు లను నియమించి నప్పటికీ చందుర్తిమండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌ల పేర్ల పట్టికను అలాగే కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా మండల పరిషత్ అధికారులు స్పందించి, పదవులు కొల్పోయిన సర్పంచ్‌ల పేర్ల పట్టికను తొలగించాల్సిన అవసరం ఉంది.

# సింగరేణిలో జీవో నెంబర్ 22ను అమలు చేయాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి పని చేస్తున్న దాదాపు 30వేల మంది కాంట్రాక్టు కార్మికులకు ప్రభుత్వ జీవో నెంబర్ 22ను అమలు చేసి, వారి వేతనాలు పెంచాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి గోదావరిఖనికి వచ్చిన సింగరేని డైరెక్టర్ శ్రీనివాస్‌కి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు శనిగల శ్రీనివాస్‌లు వినతి పత్రాన్ని అందజేశారు. కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని, గత సంవత్సరం సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు సమ్మె చేయడం ఆ సందర్భంగా యూనియన్‌లతో యాజమాన్యం చేసుకున్న ఒప్పందం ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవోను అమలు చేసి, వారి వేతనాలు పెంచాలమని అన్నారు. ఇప్పటికీ ఒప్పందం జరిగిన సంవత్సరం దాటినా యాజమాన్యం ఇంత వరకు అమలు చేయడం విచారించదగ్గ విషయమని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఈ జీవో అమలు గురించి తీసుకెళ్లి గెజిట్ విడుదల చేయించి అమలు చేస్తామని చెప్పిన యాజమాన్యం ఇంత వరకు దాని ఊసే లేదని వారు ఆరోపించారు. ఇప్పటికైనా సింగరేణి, రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎఐటియుసి ఆఫీస్ కార్యదర్శి తొడుపు నూరి రమేష్ కుమార్ తదితరులున్నారు.



# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు సి.వి.రామన్ సైన్స్ ఒలంపియాడ్‌లో రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకులు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** ఇటీవల ప్రముఖ పోటి పరీక్షల సంస్థ నిర్వహించిన రాష్ట్ర స్థాయి సి.వి.రామన్ సైన్స్ ఒలంపియాడ్‌లో కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌కు చెందిన విద్యార్థులు అధిక రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకులు సాధించడం చాలా గొప్ప విషయమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తెలుపుతూ, వారిని ప్రశంసించారు. ఆదివారం పాఠశాలలో నిర్వహించినటువంటి అభినందన సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలో సైన్స్‌లో పలు సంస్కరణలను ప్రవేశపెట్టి చరిత్రలో నిల్చిపోయినటువంటి గొప్ప వ్యక్తి సి.వి.రామన్‌ని, వారు తెలుపుబడిన సిద్ధాంతాలు నేటికి ఎంతో మందికి మార్గదర్శకమని, సైన్స్‌కు దిక్సూచి అని అన్నారు. పాఠశాలకు చెందిన శివస్మరణ్ రెడ్డి ప్రథమ, అన్షుల్ 7వ తరగతి ప్రథమ, కై.శ్రీచరణ్‌రెడ్డి నాలుగోవ ర్యాంకు రాష్ట్ర స్థాయిలో సాధించారు. అదేవిధంగా ఎస్.పి.కృష్ణచైతన్య 6వ తరగతి ప్రథమ ర్యాంకు, ఎన్.వినాయక్ 6వ తరగతి ద్వితీయ ర్యాంకు, జి.సాయి సంహీత్ 7వ తరగతి, సహార్ష్ 6వ తరగతి ద్వితీయ ర్యాంకు, చాలా మంది విద్యార్థులకు



జిల్లా స్థాయి ర్యాంకులు సాధించారని హర్షం వ్యక్తం చేశారు. విజేతలందరికీ పుష్పగుచ్చాలను అందజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పదోన్నతుల్లో ఉన్న సంక్షోభాన్ని నివారించాలి

**- టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు వైద్య శాంతి కుమారి, గోల్కొండ శ్రీధర్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల పదోన్నతుల్లో ఉన్న సంక్షోభాన్ని నివారించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్‌యుటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి, పరిశీలకులు రాష్ట్ర కార్యదర్శులు వైద్య శాంతి కుమారి, గోల్కొండ శ్రీధర్ వైద్య శాంత కుమారి, గోల్కొండ శ్రీధర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ కళాశాలలో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కాంపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జిల్లా కమిటీ విస్తృత కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న మూడు కరువు భత్యాలుమంజూరు చేయాలని, ఉపాధ్యాయులు, ఉద్యోగులకు నష్టదాయకమైన సిపిఎస్ విధానాన్ని ప్రభుత్వం హామీ మేరకు వెంటనే రద్దు చేయాలని అన్నారు. 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, సమగ్ర శిక్ష, కెజిబివి, యుఆర్ఎస్, గిరిజిన సంక్షేమ, సాంఘిక, సంక్షేమ, మైనారిటీ, బిసి వెల్ఫేర్, ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, గెస్ట్ తదితర సిబ్బందికి సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తూ రెగ్యూలరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాలలనే తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌గా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు



కాంపల్లి లక్ష్మణ్, యూటిఎఫ్ సీనియర్ నాయకులు, మాజీ మండల విద్యాధికారి బద్దం డానియల్, జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దె శ్రీనివాస్ కూడా మాట్లాడారు. అనంతరం 2024 డైరీ, జీవోల కాపీ, గోడ పత్రికను ముఖ్య అతిథిగా హాజరైన డానియల్‌కు అందజేశారు. అనంతరం అమరులైన సంఘం నాయకులకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో కట నర్సయ్య గౌడ్, గట్టు శ్రీనివాస్, సుచరిత, వెంకటేష్, ప్రణయ్, శ్రీనివాస్ తదితరులున్నారు.

# హుజురాబాద్ నుండి మేడారం బస్సు ప్రారంబించిన డిఎం శ్రీకాంత్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ కుంభమేళా శ్రీ సమ్మక్క- శ్రీ సారలమ్మ మేడారం జాతరకు హుజురాబాద్ డివిజన్ ప్రాంతంలోని భక్తుల సౌకర్యార్థం ఆదివారం ఆర్టీసీ డిపో మేనేజర్ సామాల శ్రీకాంత్ పూజలు చేసి, ఆర్టీసీ బస్సును ప్రారంభించారు. జమ్మికుంట, హుజురాబాద్, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్, సైదాపూర్, శంకరపట్నం ప్రాంత భక్తులు హుజురాబాద్ నుండి నేరుగా మేడారం జాతరకు వెళ్లడానికి ప్రభుత్వ ఆధేశానుసారం ప్రత్యేకంగా 60 ఎక్స్‌ప్రెస్ బస్సులను హుజురాబాద్ నుండి నడుపుతున్నట్లు మేనేజర్ శ్రీకాంత్ తెలిపారు. హుజురాబాద్ నుండి మేడారానికి పెద్దలకు బస్సు చార్జీ 310 రూపాయలు, పిల్లలకు 170 రూపాయలు చెల్లించవలి స ఉంటుందని మేనేజర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ఆర్టీసీ బస్సుల్లో ఉపయోగించుకునే అవకాశం ఆధార్‌కార్డు ద్వారా ఉందని మేనేజర్ తెలిపారు. ప్రతి 15నిమిషాలకు ఒక బస్సు ఇక్కడి నుండి భక్తుల రద్దీని బట్టి నడపడం జరుగుతుందని, ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టడం జరిగిందని మేనేజర్ శ్రీకాంత్ తెలిపారు. హుజురాబాద్ ప్రాంత ప్రజలు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించకుండా ప్రభుత్వ ఆర్టీసీ బస్సుల్లో సురక్షితమైన ప్రయాణాన్ని



కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎస్‌టిఐ మురళి, ఎంఎఫ్ సమ్మయ్య, బస్టాండ్ మేనేజర్ వివిఆర్ రెడ్డి, ఆర్టీసీ అధికారులు సురేఖ, ఎస్ఎస్ రాణి, జాఫర్ సింగ్, ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ వెంకట్రాజంలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# జీర్డ్స్ స్వచ్ఛంధ సేవాసంస్థ ఆధ్వర్యంలో కవికి సేవా పురస్కార్

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కవి కల్వల రాజశేఖర్‌రెడ్డికి జగిత్యాల లోని వెంకటరావుపేట గ్రామంలో గల జీర్డ్స్ స్వచ్ఛంధ సేవాసంస్థ అధినేత అంగడి ఆనంద్ ఆధ్వర్యంలో సేవా సంస్థ 17 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వివిధ రంగాల్లో సేవలు అందించిన ప్రముఖులను గుర్తించి, ఇందులో భాగంగా రాజశేఖర్‌రెడ్డికి సేవా పురస్కార్ అందజేసి ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన చల్మెడ వైద్య కళాశాలల చైర్మన్ చల్మెడ ఆనందరావు వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న సంస్థలు, వ్యక్తుల గుర్తించి పేరు పేరున ప్రస్తావిస్తూ, అభినందిస్తూ కొనియాడారు. గ్రామ మాజీ సర్పంచ్ సన్నీల్ల వెంకటేశం, మాజీ ఉపసర్పంచ్ అన్నాడి మల్లిఖార్జున్‌రెడ్డి, ఎంపిటీసీ కోమటిరెడ్డి చంద్రకళ, గ్రామస్థులు తదితరులు రాజశేఖర్‌రెడ్డిని అభినందించి హర్షం వ్యక్తం చేశారు.






# దేశానికి అన్నం పెట్టే రైతులకు కాంగ్రెస్‌పార్టీ అండ

**- రాజకీయ నాయకులు మాటల్లో కాదు చేతల్లో చూపెట్టాలి**

**- వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరకు చట్టబద్దత కల్పిస్తాం**

**- బలహీనవర్గాల హక్కుల కోసం పోరాటం చేసేది కాంగ్రెస్‌పార్టీ మాత్రమే**


**- రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అండగా నిలువాలని**

**- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విజ్ఞప్తి - జీవన్‌రెడ్డిని ఎంపిగా గెలిపించుకోవాలి**

**- విప్ ఆది శ్రీనివాస్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీ రైతులకు బడుగు బలహీన వర్గాలకు మహిళలకు ఉద్యోగులకు అండగా ఉంటుందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ టాకీస్‌లో ఆదివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మున్నూరుకాపు కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.పార్టీలకు అతీతంగా మున్నూరుకాపు సంఘ నాయకులు ఆత్మీయ సమావేశానికి హాజరయ్యారు. మున్నూరుకాపు నాయకులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరగా,పార్టీ కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించారు. విప్ ఆది శ్రీనివాస్,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మున్నూరుకాపు నాయకులు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్‌రెడ్డి వెంట ఉంటామని మున్నూరుకాపు భరోసా నిచ్చారు. మున్నూరూకాపుల కళ్యాణ మండపం నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు చేశారని అన్నారు. జీనవ్‌రెడ్డికి మున్నూరూకాపులు తోడుగా నిలవాలని పిలిపునిచ్చారు. ఆరు గ్యారంటీల అమలు చేసేందుకు చర్యలు చేపట్టాం ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం,రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉచిత విద్య సహాయం రూ.10 లక్షలు అమలు చేస్తున్నామని,త్వరలో మరో రెండు గ్యారంటీలు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,రూ.500 లకే సిలిండర్ అమలు చేయబోతున్నామన్నారు.జీవన్‌రెడ్డిని 50000 మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు.అనంతరం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఆది నుండి తనను ప్రజల రైతు బిడ్డగా ఆదరించారు.రైతు పక్షపాతిని అన్నారు. తాను స్వయంగా పొలం సాగు చేస్తున్నాను అని తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం వ్యవసాయ కూలీలకు ఏటా 100 రోజులు పని కల్పించింది.రాష్ట్రంలో రైతుల రెండు లక్షల రుణమాఫీకి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది.రాష్ట్రవ్యాప్తంగా అంగడి చిట్టి నిలిపివేయాలని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టాలని సూచించానని అన్నారు.బలహీనవర్గాల హక్కుల కోసం పోరాటం చేస్తున్నది కాంగ్రెస్‌పార్టీ. స్థానిక సంస్థల్లో బలహీనవర్గాలకు కేటాయించిన రిజర్వేషన్ అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో మార్పులు తీసుకువచ్చారని అన్నారు. ప్రజా సేవా చేసేందుకు పదవి అవసరం లేదని, సంకల్పం ఉండాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.మున్నూరుకాపు కళ్యాణ మండపం,సంఘ భవనం పూర్తి చేసే బాద్యత తీసుకుంటామన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వంటి ప్రజా నాయకుడిని తాను చూడలేదని అన్నారు. జగిత్యాల మామిడి మార్కెట్ కోసం 25ఎకరాలు కేటాయించినం అని గుర్తుచేశారు. జగిత్యాలలో మామిడి ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామన్నారు.రైతులకు అండగా ఉంటామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గిరి నాగభూషణం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి,హరి అశోక్‌కుమార్,పుట్టాల అశోక్, చిట్లంజన్న, బండారు రాజుకుమార్,డిటి అంజయ్య,మున్నూరుకాపు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరాల నిర్వహణకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాలలో అనేక ఆరోగ్య, శారీరక రుగ్మతలతో పల్లె ప్రజలు ఇబ్బందులకు గురవుతూ ఉంటారని అది పూర్తిగా కట్టం మీదికి రాగానే అన్ని విధాల ఇబ్బందులకు గురవుతారని, గ్రామాలలో పల్లె ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించేందుకు స్వచ్ఛంద సంస్థలు, ఆర్థికంగా ప్రభుత్వానికి ఐటి చెల్లించే ఇండస్ట్రీ యజమానులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మీరు ఎంచుకున్న గ్రామంలో ఎంపిక చేసుకున్న ప్రత్యేక వైద్య నిపుణులతో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తే పల్లె ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని, దాతలు ముందకు రావాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ స్వచ్ఛంద సంస్థలకు పిలుపునిచ్చారు. ఆదివారం ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఒడితల ప్రణవ్‌బాబు ప్రారంబించారు. ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్ బాబు మాట్లాడుతూ వైద్య పరీక్షల ద్వారా ప్రజల ఆరోగ్య స్థితిగతులను వారికి తెలియజేస్తే ముందస్తుగా ఆరోగ్యం పట్ల అప్రమత్తమైతారని, ఏ రోగాన్నైన ఆదిలోనే గుర్తించి, పట్టణాలలో ఉన్న నిపుణులైన వైద్యుల వద్దకు వెళ్లి ఆరోగ్యశ్రీ కార్డుల ద్వారా వైద్య సేవలు పొందుతారని, ముందస్తుగా గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించి, గ్రామీణ ప్రజలను ఆరోగ్యాల పట్ల అవగాహన వారిలో కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. రాచపల్లి గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరం పట్ల ప్రణవ్ హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా వైద్యులకు ప్రణవ్‌బాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడెపు సారంగపాణి, ఆరుకాల వీరేశలింగం, సజ్జు, రాజేష్, మల్లేష్, రామారావు, రామకృష్ణలతో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వికాస బాలల పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొనడం అదృష్టం



జమ్మికుంట, ప్రభాత వార్త:

బాలక్క ఆశయ సాధనలో కలిసి పని చేద్దామని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డులో వికాస (అనాధ) బాలల పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వికాస బాలల పుట్టినరోజు వేడుకలకు ప్రణవ్ ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఆయనకు బాలవికాస కో ఆర్డినేటర్లు సభ్యులు పూలు చల్లుతూ బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ బాల వికాస స్వచ్ఛంధ సేవా సంస్థ చేస్తున్న సమాజ సేవలు అభినందనీయమని అన్నారు. వికాస బాలల పుట్టినరోజు వేడుకలకు హాజరుకావడం నా అదృష్టం అని ఆయన అన్నారు. కాలుష్యం పెరిగిపోయి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని దానిని నివారించడానికి ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ నిషేదించాలని బాల వికాస పేరుతో బట్ట బ్యాగులు తయారు చేయించి అందరికి అందజేయాలని దానికి తన వంతు సహాయం అందిస్తానని ఆయన తెలిపారు. కేక్ కట్ చేసి వికాస పిల్లలకు తినిపించి వారి ఉదార స్వభావాన్ని ప్రేమను చాటుకున్నారు. వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఎల్లప్పుడు వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య, గూడెపు సారంగపాణి, కసబోజుల వెంకన్న, సుంకరి రమేష్, పర్లపల్లి నాగరాజు, ఎండి. సజ్జత్, ఎండి. సలీం, ఎండి. ఇమ్రాన్, పిన్నింటి నాగేంద్ర, బాలవికాస స్వచ్ఛంధ సేవా సంస్థ సూపర్‌వైజర్ లత, జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, కో ఆర్డినేటర్లు సుమలత, సరోజన, జ్యోతి, ఖాజాబీ, అమూల్య, బాలవికాస సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## బన్వాడ దాడిని నిరసిస్తూ క్రైస్తవులు శాంతియుత ర్యాలి



కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రంలో పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం భారీ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా శంకరంపేట మండలం బన్వాడ గ్రామంలో క్రైస్తవుల పై, మందిరంపై జరిగిన దాడులను నిరసిస్తూ శాంతియుత ర్యాలీ నిర్వహించడం జరిగిందని పాస్టర్లు తెలిపారు. కొందరు దుండగులు క్రైస్తవులపై దాడి చేయడం బాధకరమని దిగ్భ్రాంతి చెందారు. వెంటనే ప్రభుత్వం చర్యలు చేపట్టి బన్వాడ ఘటనలో దోషులైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండలంలోని పాస్టర్స్, క్రైస్తవులు పాల్గొన్నారు.

## హరిహర థియేటర్ లో టపాసులు పేల్చి బిఎస్‌పి నాయకుల సంబరాలు



జమ్మికుంట, ప్రభాత వార్త:

ప్రవీణ్ ఐపిఎస్ సినిమా విడుదల సందర్భంగా ఆదివారం హరిహర థియేటర్ లో బిఎస్‌పి నాయకులు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జీవిత చరిత్ర, ఆయన సమాజానికి చేస్తున్న సేవ ఒక ఐపిఎస్ గా గురుకులాల కార్యదర్శిగా బిఎస్‌పి పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా సమాజంలో ఉండే బహుజన వర్గాలకు, పేద వర్గాలకు చేసినటువంటి సేవను, కష్టపడుతున్న తత్వాన్ని ప్రవీణ్ ఐపిఎస్ సినిమా రూపంలో హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట హరిహర థియేటర్ లో ప్రదర్శించబడుతున్నందుకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అభిమానులు బిఎస్‌పి పార్టీ నాయకులు హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు వాసాల రామస్వామి ఆధ్వర్యంలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సినిమాను అందరూ తిలకించి మన జీవిత గమనాన్ని నిర్దేశించుకుంటూ సమాజానికి ఉపయోగపడేలా మెరుగైన సమాజాన్ని నిర్మించేలా ఇలాంటి ఆదర్శవంతమైన సినిమాలను, నాయకులను ఆదర్శంగా తీసుకోవాలని రాబోయే రోజుల్లో బహుజన రాజ్యం స్థాపించి అన్ని హక్కులు అందే విధంగా యువత ముందుకు రావాలని కోరారు. అమ్ముడు పోని సమాజాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ అభివృద్ధికి ప్రణాళిక



మొత్కూర్ ప్రభాతవార్త:

మండలంలోని పాలడుగు గ్రామంలో గ్రంథాలయం అభివృద్ధి గురించి చర్చించుటకు గ్రామ మాజీ సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య అధ్యక్షతన సమావేశం నిర్వమించారు. ఈ సమావేశంలో గ్రంథాలయం అభివృద్ధి కొరకు నిధుల సమీకరణ, పోటీ పరీక్షల నిమిత్తం కావలసిన పుస్తకాల సేకరణ గురించి చర్చించారు. ఈ సమావేశంలో బరిగెల రాజు, ఎండి.హబీబ్, పబ్బు కట్టెం, ముప్పిడి అశోక్, ముక్కంల అశోక్, పి.హరికృష్ణ, కె.స్వరాజ్, జి.ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఓఈ మొదటి ఎంట్రన్స్ టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ

అడ్డగూడూరు, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన గూడేపు సిరి ఆదివారం విడుదలైన సీఓఈ సెట్ మొదటి దశ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారని ప్రధానోపాధ్యాయురాలు రహీమున్నిసాబేగం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని కొన్ని కళాశాలలను సెంటర్ ఆఫ్ కన్సెలెన్స్(సీఓఈ)గా మార్చి ఇంటర్ విద్యాబోధన చేస్తారని వివరించారు. ఈనెల 25న రెండవ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహిస్తారని ఆమె పేర్కొన్నారు. రెండవ దశ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి సీట్లు కేటాయిస్తారని అన్నారు.

## వీణవంక సమ్మక్క జాతర ఏర్పాట్లను పరిశీలించిన పాడి ఉదయనందన్ రెడ్డి



వీణవంక, ప్రభాత వార్త:

మినీ మేడారం గా పేరుగాంచిన వీణవంక సమ్మక్క జాతరను ఆదివారం యుప్ టివి అధినేత, ధర్మకర్త పాడి ఉదయనందన్ రెడ్డి, జాతర కమిటి చైర్మన్ పాడి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఏర్పాట్లను పరిశీలించి అనంతరం వన దేవతలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాతరకు పక్కనే గల గల పారే వాగు, జిల్లా కేంద్రంతో పాటు జమ్మికుంట నుండి బస్ సౌకర్యంతో పాటు రైలు సౌకర్యం కలదు. భక్తులకు నివాసయోగ్యమైన మైదానం కూడా ఉంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఆయన వెంట మాజీ జడ్పిటిసి ప్రభాకర్, కో ఆప్షన్ మెంబర్ హమీద్, సభ్యులు మాదాసు సునీల్, అమృత ప్రభాకర్, బిక్షపతి, నీల ఎల్లయ్య, అప్పని కొమురయ్య, చిట్టి, వంశీ తో పాటు పాల్గొన్నారు.

## శివాలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలకు హాజరైన ఉదయనందన్ రెడ్డి



వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ మహాగణపతి, సరస్వతి సమేత మహాలింగేశ్వర స్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠ వేడుకలలో భాగంగా మూడవ రోజైన ఆదివారం యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి ఆహ్వానం మేరకు వేడుకలకు హాజరు కాగా ఆలయ కమిటీ చైర్మన్ వాల బాలకిషన్ రావు, సభ్యులు, అర్చకులు ఘన స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి ఉత్సవ మూర్తులను సందర్శించారు.

# నియోజక వర్గ ప్రజలు సమ్మక్క సారలమ్మ దీవెనలతో క్షేమంగా ఉండాలి

- భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగించవద్దు
- మేడారం జాతరకు 200 ప్రత్యేక బస్సులు
- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు



పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఐటిఐ గ్రౌండ్స్ లో మేడారం జాతరకు వెళ్లే భక్తుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆర్టీసీ బస్సులకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఆదివారం ప్రత్యేక పూజలు చేసి, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం మేడారం జాతరకు వెళ్లే భక్తుల రవాణా అవసరాల కోసం తెలంగాణ రాష్ట్ర సర్కారు పెద్దపల్లి నుంచి 200 ప్రత్యేక ఆర్టీసీ బస్సులను నడుపుతుందని, తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం, మేడారం జాతరకు కూడా వర్తిస్తుందని, అలాగే ఆడపడుచులందరూ ఉచితంగా మేడారం జాతరకు వెళ్లి ఆ సమ్మక్క సారలమ్మ దీవెనలను స్వీకరించాలని, దీనికి అనుగుణంగా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బదులు కలగకుండా ఉండటానికి కలెక్టర్, సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రయాణికుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని విశాలవంతమైన పెద్దపల్లి ఐటిఐ గ్రౌండ్స్ లో అన్ని వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బాధ్యత వహించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం, సంబంధిత అధికారులు నూగిల్ల మల్లయ్య, మినుపాల స్వరూప ప్రకాష్ రావు, బూతగడ్డ సంపత్, సందనవేని రాజేందర్, బొడ్డుపల్లి శ్రీనివాస్, జగదీష్, బండారి సునీల్, సమ్మిరెడ్డి, పోగుల శ్రీకాంత్, నదీమ్, గంగుల వెంకటేష్, కటికెనపల్లి రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మేడారం జాతర భక్తులు, తదితరులున్నారు.

# విప్‌ను దిక్కరించిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు సస్పెండ్

## - బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబుపై ఇటీవల పెట్టిన అవిశ్వాస తీర్మానం, నూతన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ జారీచేసిన విప్‌ను ధిక్కరించిన కౌన్సిలర్లను పార్టీనుంచి సస్పెండ్ చేస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు తెలిపారు. ఆదివారం స్థానికవిలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి ఉన్నవారికే పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేసిన కౌన్సిలర్లు షేక్ బాష, అలక సరిత, బాణోతు లలిత, వేమూరి నాగమణి, కుంకు సులోచనలను మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆదేశాల మేరకుపార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో



మండల బిఆర్ఎస్పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి,మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు కొణతం లచ్చిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, మండల బిఆర్ఎస్ప్రధాన కార ్యదర్శి తెల్లబోయిన లింగయ ్య, బిఆర్ఎస్ నాయకులు ఇనపాల పిచి ్చరెడ్డి, శ్రీనునాయక్, బాలునాయక్, హేమ్లనాయక్, శంకర్‌నాయక్, రాము తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్ లలిత భరత్

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో నేరేడుచర్ల మున్సిపాల్టీ 9వ వార్డు కౌన్సిలర్ బానోతు లలిత భరత్‌ఆదివారం హైద్రాబాద్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బానోతు లలిత భరత్‌కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్మన్ అలక సరిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డి, కౌన్సిలర్లు రణపంగ నాగయ్య, షేక్ బాషా, నాయకులు కుంకు శ్రీనివాస్, వేమూరి నారాయణ, నక్క రమాదేవి, రాంబాబు, సైబాల్ తదితరులు పాల్గొన్నారు.



# రేపటి నుండి యాదాద్రి మేడారం చల్లూరు జాతర ప్రారంభం

## ఎల్లమ్మ బోనాలతో అడవి తల్లుల మేళా మొదలు

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం చల్లూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని యాదాద్రి మేడారం అడవి తల్లుల సమ్మక్క సారలమ్మ జాతర రేపటినుండి సాంప్రదాయ బద్ధంగా ఘనంగా ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు పూర్తి ఏర్పాట్లు చేశారు. ఎత్తైన ప్రదేశంలో ఆహ్లాద వాతావరణంలో ప్రకృతి రమణీయ కమనీయ అందాల మధ్య ఈ వన దేవతలు కొలువు తీరాయి. సమీప 11 గ్రామాల ప్రజలు జాతర ఏర్పాట్లలో తమ వంతు భాగస్వామ్యం వహించారు. ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసి పరిసర గ్రామాల్లో ఇంటింటికి పోస్టర్‌లను అతికించి ప్రత్యేక వాహనాల ద్వారా మైకు ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈనెల 20వ తేదీన ఎల్లమ్మకు బోనాలు, 21వ తేదీన సారలమ్మ గద్దెపైకి రావడం, 22వ తేదీన సమ్మక్క గద్దపై ప్రవేశించడం, 23వ తేదీ మొక్కులు, 24వ తేదీ వన ప్రవేశంతో జాతర ముగుస్తుందని నిర్వాహకులు చెప్పారు. పొట్టిమర్రి, ఇబ్రహీంపురం చౌరస్తాల నుండి భక్తులకు ఉచిత ఆటో వాహన సదుపాయాలను కల్పించినట్లు, ఉచిత మంచినీటి సరఫరా, ఉచిత విద్యుత్తు, వైద్యం ఏర్పాటు చేయనున్నట్లు, చివరి రోజు ఉచిత ప్రసాద పంపిణీ చేపట్టనున్నట్లు తెలిపారు. వ్యాపారస్తులకు కూడా ఉచితంగా స్థలాన్ని ేని వారు కోరారు. ఇప్పటికే పలువురు భక్తులు జాతర ప్రాంగణంకు వచ్చి దర్శనాలు చేసుకుంటున్నారని నిర్వాహకులు చెప్పారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పూర్తి ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

# పెద్దపల్లి వార్త

## క్యాన్సర్ రోగికి అండగా నిలిచిన విజ్జన్న యువసేన

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణానికి చెందిన అడిచర్ల మల్లేష్ గత కొంత కాలంగా క్యాన్సర్‌తో బాధ పడుతుండగా, విజ్జన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం వినోద్ రెడ్డికి సమాచారం అందించారు. దీంతో క్యాన్సర్ రోగి మల్లేష్‌కు అల్లం వినోద్ రెడ్డి 50 కిలోల బియ్యాన్ని అందించగా, ఆదివారం మల్లేస్ కుటుంబ సభ్యులకు ఆ బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వినోద్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు అండగా విజ్జన్న యువసేన ఉంటుందని పేర్కొన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్నపై అభిమానంతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాకీర్, కరుణాకర్, రాము, మెహరజ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల బ్రతుకు పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



గోదావరిఖని, ప్రభాతవార్త.

మున్సిపల్ ఏరియా ఆటో యూనియన్ అధికార ప్రతినిధి మాదాసు మని ఆధ్వర్యంలో రూపొందించిన గోదావరిఖనిలో ఆటో డ్రైవర్ల బ్రతుకు పోస్టర్‌ను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికుల సంక్షేమ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకోసం తమ ప్రభుత్వం సంవత్సరానికి 12వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఇది వరకే ఆటో కార్మికులకు ప్రకటించిందని అన్నారు. దీనిని కొందరు రాజకీయం చేస్తున్నారని, వారి కుట్రలను ఆటో డ్రైవర్లు గమనిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర హీరో మంద రవి కుమార్, మహంకాళి స్వామి, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, సిఐలు ప్రమోద్ రావు, ప్రసాద్ రావు, ఎస్‌కె.చోటు, వర్కింగ్ ప్రెసిడెంట్ మడిపల్లి మల్లేష్, కనుకుంట్ల నారాయణ, బొంతల రాజేష్, కండె కృష్ణ, కాంపల్లి స్వామి, ముస్తాఫా, దీటి బాలరాజ్, గట్ల రమేష్ తదితరులున్నారు.

## బీసీల ఆకాంక్షను గౌరవించిన ప్రభుత్వం

మోత్కూర్ ప్రభాతవార్త:

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ధ కాలం గడచిన, గత ప్రభుత్వం చేపట్టలేని కులగణన సర్వేను, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కులగణన చేపట్టాలని శాసనసభలో ఆమోదం తెలపడం, బీసీల ఆకాంక్షలను నెరవేర్చి, బీసీల మనోబావాలను గౌరవించిందని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. ఆదివారం ఆయన మోత్కూర్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ.. కులణన వలన సామాజికంగా, ఆర్థికంగా, వెనకబడిన, బీసీ వర్గాలకు న్యాయం జరుగుతుందని, కులగణన సర్వే చేపట్టాలని నిర్ణయించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులు క్రమశిక్షణ అంకితభావంతో రాణిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అందుకుంటారు

ఆలేరు ప్రభాతవార్త:
విద్యార్థులు అంకిత భావం క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు పొంది భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అందుకుంటారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ నాయకులు దాసి శంకర్, వివిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ నాలం అయ్యప్ప అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణంలోని వివిఆర్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో ఇలాంటి టాలెంట్ టెస్టులు ఎంతో దోహదపడతాయని, దాన్ని పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉపయోగించుకోవడం మంచి పరిణామం అని అన్నారు. జిల్లా స్థాయిలో ఇలాంటి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నందుకు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘానికి వారు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసుల నరేష్, మండల




అధ్యక్ష కార్యదర్శులు కందుల నాగరాజు, కంతి విక్రమ్, సభ్యులు కామిని ప్రణయ్, సంగి కృష్ణ, ప్రదీప్‌కుమార్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి: ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:
ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసి బడుగు బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే అని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్మెన్నార్ గార్డెన్స్ రచ్చ దయానందం ప్రాంగణంలో జరిగిన యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావ్యవస్థలో అంతరాలను పెంచి పోషించేలా వివిధ రకాల పాఠశాల ఏర్పాటు చేస్తూ ప్రైవేట్ విద్యా రంగానికి ఊతం ఇచ్చేలా వ్యవహరిస్తున్నాయని అన్నారు. టీఎస్ యుటీఎఫ్ మొదటి నుండి ఉపాధ్యాయ సమస్యల పట్ల నిక్కచ్చిగా పోరాడుతుందని, నేడు ఉపాధ్యాయులు పొందుతున్న అనేక సౌకర్యాలు టీఎస్ యుటిఎఫ్ పోరాటాల ఫలితమేనని గుర్తు చేశారు. కార్యక్రమంలో ముందుగా టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు వారాల యాదగిరి ఎస్‌టిఎఫ్ఐ జెండా ఆవిష్కరించగా మరొక సీనియర్ నాయకులు దడిపెల్లి వెంకన్న టీఎస్ యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ నర్సిరెడ్డి పూర్వ రాష్ట్ర అధ్యక్షులు




నాగటి నారాయణ, ఎంఏకే దత్, రచ్చ దయానందం చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మిరియాల దామోదర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.రాములు, జి.నాగమణి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.రాజశేఖర్ రెడ్డి, ముక్కెర్ల యాదయ్య, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జె.యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రామ్ యాత్రకు బయలుదేరిన రాజాపేట మండల వాసులు

రాజాపేట ప్రభాతవార్త:
అయోధ్య రామ్ యాత్రకు ఆదివారం రాజాపేట మండలం నుండి పలువురు భక్తులు బయలుదేరారు. ప్రత్యేక అనుమతితో 18 మంది భక్తులకు అవకాశం దకడంతో తమ అదృష్టంగా భావించి సంతోషంతో రాజాపేట నుండి బయలుదేరగా బీజేపీ, ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్, నాయకులు, రామ భక్తులు వెంట ఉండి ప్రత్యేక వాహనంలో వారిని అయోధ్యకు సాగనంపారు. బాల రాముని దర్శనం చేసుకునేందుకు వెళుతున్నందుకు తమకెంతో ఆనందంగా ఉందని, తక్కువ కాలంలోనే తమకు రామ్ లల్లా దర్శనం కావడం జన్మ ధన్యమని చెప్పారు. రాజాపేట మండల కేంద్రంలో కాషాయ జెండాలు ధరించి ప్రత్యేక ప్రదర్శన ప్రధాన వీధులలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల బీజేపీ



పార్టీ అధ్యక్షులు కాయితి బాల్‌రెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ దామోదర్, ఇతర రామ భక్తులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా మహాపడిపూజ కార్యక్రమం

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



ఆదివారం వంకమామిడి గ్రామంలో ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ సుర్వి శివ స్వామి ఇంట్లో నిర్వహించారు. సూరి సత్యనారాయణ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా డిసిసి వైస్ ప్రెసిడెంట్ సామ మధుసూదన్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి, మరి నరసింహారెడ్డి, ధర్మారెడ్డి, పల్లి సర్పంచ్ సామ రవీందర్ రెడ్డి, వంకమామిడి మాజీ సర్పంచ్, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభ పరీక్ష

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలో ఆదివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష నిర్వహించినట్లు ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి గంగాదేవి సాయినాద్ అన్నారు. ఆదివారం ఉదయం పరీక్ష ప్రశ్నా పత్రాలను ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు సుద్దగోని పరమేశ్వర్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మాట్లాడుతూ.. ఈ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధాన ఉత్సవం ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నీలకంఠం శివ, నందు, శశిధర్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ప్రభుత్వ విప్



ఆలేరు ప్రభాతవార్త:
ఆలేరు నగర పురపాలక సంఘం 8వ వార్డుకు చెందిన టీపీసీసీ ఓబిసి మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం కుమారుడు ప్రశాంత్, మనుమడు జాశ్వంత్‌ను ఆదివారం ఆలేరు షెడ్యూల్లో భాగంగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అతని నివాసంలో జశ్వంత్ ఎత్తుకొని ఆశీర్వదించారు. అనంతరం ఆంధ్రజ్యోతి రిపోర్టర్ తోట మల్లయ్యకు ఇటీవల బైపాస్ సర్జరీ కావడంతో ఈ విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబాని పరామర్శించారు. వారి వెంట పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, వెంకట స్వామి, పిక్క శ్రీనివాస్, జెట్టా సిద్ధులు, పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లెల శ్రీకాంత్, అంగడి ఆంజనేయులు, సుంకరి విక్రమ్, కర్రే అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మానవత్వానికి ప్రతీక




ఆలేరు ప్రభాతవార్త:
ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి చాలా మంది రక్తదానం చేసేందుకు ముందుకు రావడం మానవత్వానికి ప్రతీక అని రాఘవ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పులిపలుపుల మహేష్ అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక అర్పిత నర్సింగ్ హోమ్ ఆవరణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో 39 మంది రక్తదానం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యం రక్తం అవసరమయ్యే బాధితుల కోసం రక్తదానం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవ స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు జితేందర్, నర్సింహా, రాజు, మొరిగాడి ఉపేందర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐని సన్మానించిన గంధమల్ల గ్రామ శాఖ అధ్యక్షుడు



తుర్కపల్లి ప్రభాతవార్త:
తుర్కపల్లి మండలం నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ తక్యుద్దీన్‌ను తుర్కపల్లి మండలం గంధమల్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జికంల ఎల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల ఓబీసీ మండల ప్రధాన కార్యదర్శి ఆవుల అశోక్ యాదవ్, నాయకులు బొత్త రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన గోదావరిఖని ఏసిపి

మంథని - ప్రభాతవార్త



మంథని పోలీస్‌స్టేషన్ గోదావరిఖని ఏసిపి మడత రమేష్ ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులను పరి శీలించారు. ఈ సందర్భంగా ఏసిపి రమేష్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో సమర్థవంతంగా విధులు నిర్వ హించాలని ఆయన సూచించారు. అదేవిధంగా సైబర్ క్రైం, గంజాయి రవాణా మొదలైన వాటిపైన ప్రత్యేక నిఘాను పెట్టాలని సూచించారు. ప్రజల కు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఆయన వెంట మంథని సిఐ రాజు,ఎస్సైలు వెంకటకృష్ణ, రాణివర్మతో పాటు పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.



## గోదావరిఖని ఏసిపి రమేష్‌ను సత్కరించిన జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్

మంథని - ప్రభాతవార్త



గోదావరిఖని నూతన ఏసిపిగా నియమితులైన మడత రమేష్ ఆదివారం మంథని పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకుని సన్మానించారు. గతంలో మంథని ప్రాంతంలో సిఐగా సమర్థవంతంగా విదులు నిర్వహించిన మడత రమేష్ ఈ ప్రాంత ప్రజల మన్ననలను అందుకున్నారని అదేవిధంగా ప్రస్తుతం గోదావరిఖని ఏసిపిగా మరింత సమర్ధవంతంగా విదులు నిర్వహించి ఈ ప్రాంత ప్రజల మన్ననలను అందుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పర్శవేన మోహన్‌యాదవ్, జిల్లా సోషల్‌మీడియా ఇంఛార్జ్ ఆరెల్లి కిరణ్‌గౌడ్, ఆరెల్లి వరుణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం చందుర్తి మండల అధ్యక్షులుగా శ్రీనివాస రెడ్డి

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల రెడ్డి సంఘం అధ్యక్షులుగా దూది శ్రీనివాస రెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో శ్రీనివాస రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పూడూరు ప్రశాంత్ రెడ్డి, నల్ల ఆనంద రెడ్డి, కోశాధికారిగా బాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రాజిరెడ్డి, సలహాదారులుగా దారం హనుమంత రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు దూది శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. మండలంలో రెడ్డి కులస్తుల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## బిసిల కుల గణన చిరకాల కోరిక

- బిసిల కుల గణన చేపడుతున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు
- అసెంబ్లీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి

వేములవాడ, ప్రభాతవార్త.



సమాజంలో వెనుకబడిన తరగతులను గుర్తించడానికి, వారి వెనుకబాటు తనాన్ని రూపు మాపడానికి అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన అభినందనీయమని ఆదివారం అసెంబ్లీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా దామాషాలో రిజర్వేషనుల పెంచడానికి వెనుకబడిన తరగతుల సమకాలిన అంశాల పరిష్కారానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. దేశంలోనే తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర మంత్రులు కలిసి బిసిల అభ్యున్నతికై ఒక సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకున్నారని, బిసి సమాజంలో కాంగ్రెస్ పార్టీకి మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, కూరగాయల కొమురయ్య, వనపర్తి శంకర్ ఉన్నారు.

## గుమ్మి పుల్లయ్య చేసిన పోరాటం మరువలేనిది

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.



గుమ్మి పుల్లయ్య చేసిన పోరాటం మరువలేనిదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు గుమ్మడి పుల్లయ్య స్మారక స్థూపాన్ని సిపిఐ జాతీయ నాయకులు చాడా వెంకట రెడ్డితో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో తనదైన పోరాటం చేసి పీడిత ప్రజలకు అండగా నిలిచిన వేములవాడ పట్టణానికి చెందిన మహానాయకుడు గుమ్మి పుల్లయ్యని, ఆయన స్మారక స్థూపాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. భావి తరాలకు ఆయన ఆలోచన విధానం, పోరాట పటిమ ఈ స్థూపాన్ని చూసినప్పుడు ఒక స్ఫూర్తిగా ఉంటూ వారి అడుగు జాడల్లో నడవడానికి ఒక చిహ్నంగా ఉంటుందని అన్నారు. గుమ్మ పుల్లయ్య ఆలోచనలు ముందుకు తీసుకెళ్తూ పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు.

## పాలవరం తండాలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

అనంతగిరి ప్రభాతవార్త:



మండల పరిధిలోని పాలవరం తండాలో రూ.10లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులను సిసి రోడ్డు నిర్మాణం కొరకు మంజూరు చేశారు. ఈ సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం అనంతగిరి ఎంపీపీ చుండూరు వెంకటేశ్వం రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో గ్రామాల అభివృద్ధి చెందుతాయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు హటియానాయక్, నాయకులు బుర్రా పుల్లారెడ్డి, మట్టపల్లి రామకోటయ్య, జయరాం, రమణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన 22వ వార్డు కౌన్సెలర్

వేములవాడ, ప్రభాతవార్త.



పార్లమెంట్ ఎన్నికల ముందు వేములవాడలో బిఆర్‌ఎస్ పార్టీకి షాక్ తగిలింది. వేములవాడ మున్సిపల్ 22వ వార్డు బిఆర్‌ఎస్ కౌన్సెలర్ ఇప్పపూల అజయ్ ఆదివారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరగా, పార్టీ కండువా కప్పి ఆయనను ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సాదారంగా ఆహ్వానించారు.

## బదిలీపై వెళ్లిన జడ్పి సిఈవోకు సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త.




రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పి సిఈవోగా పని చేసి జగిత్యాల జిల్లాకు బదిలీపై వెళ్లిన గౌతమ్ రెడ్డిని చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ శాలువాతో సన్మానించారు. నాలుగున్నర సంవత్సరాలుగా సిరిసిల్ల జడ్పి సిఈవోగా పని చేసి, ప్రజా ప్రతినిధులతో కలివిడిగా ఉన్నాడని అన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేశాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని జడ్పిటిసిలు పాల్గొన్నారు.

## నూతన దంపతులును ఆశీర్వదించిన శ్రీనుబాబు

మంథని - ప్రభాతవార్త

మంథని డివిజన్‌లోని పలుమండలాల్లో రా ష్ట్ర ఐటీ మంత్రి



శ్రీధర్‌బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదివారం పర్యటించి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కమాన్‌పూర్ మండలంలోని గుండారం, కమాన్‌పూర్, తెనుగుపల్లి, మంథని మండలాల్లో పలు వివాహాల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఆయన వెంట డిసిసి అదికార ప్రతినిధి ఇనుముల సతీష్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, కమాన్‌పూర్ మండల పార్టీ అధ్యక్షుడు వైనాల రాజు, మంథని మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మంథని ఎంపిపి కొండ శంకర్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, రామగిరి ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్, మంథని మున్సిపల్ కౌన్సిలర్ పెంద్రు రమ సురేశ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం, నాయకులు తోట చంద్రయ్య, పర్శవేన మోహన్‌యాదవ్, ఐహెసన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి పరిధిలోని జానునాయక్ తండాకు చెందిన రమావత్ అశోక్(23) అనే యువరైతు వ్యవసాయం చేస్తూ ఆర్ధిక ఇబ్బందులతో శనివారం రాత్రి పురుగుల మందు తాగడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా చనిపోయాడు. మృతుని భార్య మౌనిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం

### ...బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పిన హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ సభ్యులు

***దేవరకొండ ,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:***

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఓ పేద యువకునికి హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ వారు 15వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని కొమ్మేపల్లి గ్రామానికి చెందిన సలీం అనే వ్యక్తి నెల రోజుల క్రితం చింతపల్లి నుండి దేవరకొండకు వస్తుండగా, ఆర్టీసి బస్సు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్లాడు. హైద్రాబాద్‌లోని ఓ హాస్పిటల్‌లో చికిత్స అందిస్తున్నారు. చికిత్సకు 15 లక్షల వరకు ఖర్చు కావడంతో దిక్కు తోచని స్థితిలో ఉన్న కుంటుంబం హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ సభ్యులను సంప్రదించగా, తమవంతుగా చికిత్స నిమిత్తం 15వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు అన్వేష్ రెడ్డి,ఏలె రిషి ఉన్నారు.



# పిడిఎస్ బియ్యం పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు

### ...డిఎస్‌ఓ వెంకటేశ్వర్లు

***చందంపేట,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:***

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పంపిణి వ్యవస్థ(పిడిఎస్) బియ్యాన్ని దళారులు వినియోగదారుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి బ్లాక్ మార్కెట్‌లో ఎక్కువ ధరకు అమ్ముకుని సొమ్ము చేసుకునేవారిపై కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు పెడతామని, వారి వాహనాలు కూడా తిరిగి ఇవ్వకుండా చర్యలు ఉంటాయని నల్లగొండ పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. గత వారం రోజులుగా నల్లగొండ జిల్లా సరిహద్దు ప్రాంతాలైన నకిరేకల్, దామరచర్ల, దేవరకొండ ప్రాంతాలలో సివిల్ సప్లై ఎన్ఫోర్స్‌మెంట్ టీం దాడులు నిర్వహించి అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, కేసులు నమోదు చేస్తున్నారు. అందులోభాగంగా దేవరకొండ ప్రాంతంలో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుందనే సమాచారం మేరకు ఆదివారం తెల్లవారుజామున చందంపేట మండలం గుంటిపల్లి శివారులో జిల్లా ఎన్ఫోర్స్‌మెంట్ టీం అనుమానాస్పదంగా వెళుతున్న మహింద్రా బొలెరో వాహనాన్ని వెంబడించి ఆపి తనిఖీ చేయగా, అందులో సుమారు 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించి వెంటనే వాహనాన్ని పోలీస్



స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. దేవరకొండ, మల్లెపల్లి, చందంపేట, నేరెడుగొమ్ము ,డిండి మండలాల పరిధిలో ఎవరైనా పిడిఎస్ బియ్యం కొనుగోలు చేసి బ్లాక్ మార్కెట్‌కు తరలించే వారి వివరాలను దేవరకొండ పౌరసరఫరాల డిప్యూటి తహసీల్దార్‌కు ఏ సమయంలో నైనా 9848849112‌6కు సమాచారం అందించాలని తెలిపారు. ఈ దాడులలో దేవరకొండ, మిర్యాలగూడ, నల్లగొండ, పెద్దవూర, నాంపల్లి, డిటిసిఎస్‌లు హనుమంతు శ్రీనివాస్‌గౌడ్, ఎండి జావేద్, లింగస్వామి, ఎండి ముక్తార్, హబీబ్ పాల్గొన్నారు.

# కొనసాగుతున్న కబడ్డీ పోటీలు

***పెద్దవూర, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:***



మండలంలోని తుంగతుర్తి గ్రామంలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ స్వయంభు పార్వతీ సమేత సోమేశ్వర స్వామి జాతరలో భాగంగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పురుషుల కబడ్డీ పోటీలు శనివారం ఫ్లడ్‌లైట్ వెల్తురులో అట్టహాసంగా ప్రారంభమైయ్యాయి. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సిరసనగండ్ల లక్ష్మీనర్సింహ్మారావు, గుంటుక పెద్ద సైదిరెడ్డి, ప్రదీప్ ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ ప్రొపైటర్ ప్రదీప్‌కుమార్, క్రీడాకారులను పరిచయం చేసుకుని ఆటను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ క్రీడాకారులను పరిచయం చేసుకుని ఆటను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ గ్రామంలో రాజకీయాలకతీతంగా జాతరలు, పండుగలు ప్రశాంత వాతావరణంలో కలిసిమెలిసి జరుపుకోవాలని అన్నారు. గ్రామ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అంది స్తామని అన్నారు. అనంతరం ప్రదీప్‌కుమార్ ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్య క్రమాన్ని ప్రారంభించారు. సుమారు 1300మందికి అన్న దానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివసాయి యూత్‌గుంటుక సైదిరెడ్డి, దుగ్యాల శంకర్, ఇరుమాది వెంకట్‌రెడ్డి, ఇరుమాది శ్రీనివాస్‌రెడ్డి, రావుల వేణు,

# లక్ష్మమ్మ కుటుంబానికి 50కేజీల బియ్యం అందజేత

***తుంగతుర్తి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:***



తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన రామడుగు భాస్కరాచారి వారి మాతృమూర్తి లక్ష్మమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియ స్తూ చిత్రప నికి పూమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 50కేజీల బియ్యాన్ని జిల్లా కాంగ్రెస్ నాయకులు పెండెం రామ్మూర్తి అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు కొండరాజు, మాచర్ల అనిల్, ఎండి అబ్దుల్, అక్కినపల్లి నరేష్, అక్కినపల్లి నరేష్, అక్కనపల్లి రాములు, ఎస్‌కె.హుస్సేన్, షేక్ మస్తాన్, రజింత్, దేవరపు రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ కిట్ పంపిణీ చేసిన బుసిరెడ్డి

***పెద్దవూర, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:***

నల్లగొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గ పెద్దవూర మండలం, పాల్తితండా గ్రామ యువకులు క్రికెట్ కిట్ కావాలని బుసిరెడ్డి ఫౌండేషన్ వారిని సంప్రదించగానే తక్షణమే స్పందించి బుసిరెడ్డి పాండురంగారెడ్డి పిలుపు మేరకు క్రికెట్ కిట్‌ను తిరుమలగిరి సాగర్ మండల వైస్ ఎంపీపీ ఎడవెల్లి దిలీప్‌రెడ్డి, బుసిరెడ్డి పాండురంగారెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువకులు అశోక్, దత్తు, భరత్, మురళి, వంశీ, హేమలాల్, లక్ష్మణ్, సాయి, కృష్ణ, కుమార్, సాయికుమార్, అరవింద్, ప్రవీణ్, నరేష్ పాల్గొన్నారు.



# దైవచింతనతో మానసిక ప్రశాంతత

### .....మాజి ఎమ్మెల్యే రవీంద్రకుమార్

***చందంపేట,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:***



దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బిఆర్‌ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు , దేవరకొండ మాజి శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం చందంపేట మండలం గగిళ్లపురం గ్రామంలో శ్రీ మహాగణపతి, నవగ్రహ, కనకదుర్గ, ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో రవీంద్రకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం రవీంద్రకుమార్‌ను ఆలయ కమిటి సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, కెతావత్ శంకర్ నాయక్, మాధవరం జనార్ధన్‌రావు, రాఘవాచారి, మాజి సర్పంచ్ గంగిడి కొండల్‌రెడ్డి, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులిసిరాం, వడత్య బాలు, బుయ్య మహేష్, బిజిలి సుధాకర్, తదితరులు ఉన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

***మునుగోడు,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:***



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04 విద్యాసంవత్సరంలో విద్యనభ్యసించిన విద్యార్థులు ఆదివారం ఆర్‌కె ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థి దశలోని తీపి జ్ఞాపకాలను, విషయాలను నెమరువేసుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఒకరి కొకరు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులకు పూల బొకెలు అందజేసి శాలువాలతో సత్కరించి మెమొంటోలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ అంజి, పోలగోని భాస్కర్, శాంతి కుమార్, పందుల రాజేష్, నేరటి మల్లేష్, పందుల రాజు, పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వారి సుదర్శన హోమము

### కచేరి బృందంచే సంకీర్తన ధ్యాన కచేరి

***నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త***



మండలంలోని స్వయంభువు గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానంలో ఆదివారం రోహిణ నక్షత్రంను పురస్కరించుకుని స్వామి వారి దివ్య సుదర్శన హోమము అనంతరం స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవాలనను శాస్త్రోక్తంగా నిర్వహించారు. హైద్రాబాదుకు చెందిన శివ శ్రీ శ్రీనివాస్ రెడ్డి గురుస్వామి కచేరి బృందం చే ఉదయం 9 గంల నుండి 11 గంల వరకు స్వామి వారి నామ సంకీర్తనాధ్యాన, కచేరి నిర్వహించారు. దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవిల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను కొలుచుకున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వినియోగం జరిపించారు.

# ఆరోగ్య ఉపకేంద్రం శంకుస్థాపన



తిప్పర్తి(ర)మండలం,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో ఆదివారం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నూతన భవన నిర్మాణానికి ఎంపిపి అనుముల పాండమ్మ,జెడ్పీటీసి ధనావత్ భారతితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.20 లక్షల 15వేలు ఆర్థిక సంఘం నిధులతో నిర్మించనున్న పెద్దదేవులపల్లి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలోని ఈ భవన నిర్మాణం పూర్తయితే దాని పరిధిలోని గ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని అన్నారు. పేదలకు మెరుగైన,నాణ్యమైన ఉచిత ప్రభుత్వ సేవలు అందించడమే లక్ష్యంగా నిర్మిస్తున్న ఈ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, ఎంపిటిసిలు అంబటి రాము, మండల బ్లాక్, కాంగ్రెస్ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, ధనావత్ భాస్కర్ నాయక్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నరేందర్,నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి,గుండెబోయిన కోటేష్ యాదవ్,తదితరులు ఉన్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభం



మోతె,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి నిధులతో ఆదివారం మండల కేంద్రంతోపాటు తుమ్మడపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# అస్మిత మృతితో గ్రామంలో విషాధ ఛాయలు

మోతె,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:

ఇమాంపేట ఎస్సీ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఇరుగు అస్మిత(15) శనివారం హైద్రాబాద్‌లో ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన విదితమే. అస్మిత స్వగ్రామం మండల పరిధిలోని బురకచర్ల గ్రామానికి చెందిన ఇరుగు ఆనంద్,జ్యోతిల కుమార్తె. కాగా తండ్రి చనిపోవడంతో ఉపాధికోసం హైద్రాబాద్ వెళ్లారు.అదే పాఠశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థిని వైష్ణవి ఈ నెల 10న ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన విదితమే.వైష్ణవి తన రూంమెంట్ కావడంతో పాటు, విద్యార్థులు భయభ్రాంతులకు గురి కాకుండా ఉండేందుకు గురుకుల యాజమాన్యం నాలుగు రోజులు సెలవు ఇవ్వడంతో అస్మిత హైద్రాబాద్‌లో ఉంటున్న తల్లివద్దకు వెళ్లింది.సెలవులు ముగియడంతో తల్లి పాఠశాలకు వెళ్లాలని కూతురికి తెలిపింది.తల్లి పనికి వెళ్లి వచ్చే సరికి అస్మిత గదిలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతదేహాన్ని స్వగ్రామం బురకచర్లకు ఆదివారం తీసుకురాగా, సిపిఎం రామకృష్ణారెడ్డి అక్కడికి చేరుకుని కుటుంబ సభ్యులతో మాట్లాడి,మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.కాగా అస్మిత మృతితో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

# నూతన ఎస్ఐని సన్మానించిన మండల నాయకులు



నూతనకల్,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మండల నూతన ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జాకూరి సైదులును మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి,అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి2 పన్నాల రమ మల్లారెడ్డి,కోఆప్షన్ నెంబర్ జాకీర్,గ్రామశాఖ అధ్యక్షుడు బొడ్డుపెల్లి అంజయ్య, మొగుళ్ల వెంకన్న, రాజ బహదూర్‌రెడ్డి, ముత్యం ప్రసాద్, వ్యాస చంద్రశేఖర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మకూరు,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మండలంలోని ఏపూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2011-12 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆశాఖ్ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముందుగా వందేమాతరంతో ప్రారంభించారు.తమతోపాటు పదవతరగతి వరకు చదువుకుని మరణించిన విద్యార్థులకు సంతాపం తెలిపారు.అనంతరం వారు తాము చదువుకున్న రోజులను,జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు భవిష్యత్తు గురించి సందేశం ఇస్తూ ముగించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.వెంకటయ్య,వీరారెడ్డి,వెంకట రాంరెడ్డి, వెంకన్న, శ్రీనివాస్‌చారి, దయాకర్‌రావు, సైదులు, విద్యార్థులు ఎరుకల సైదులు,జలగం సతీష్, నాగరాజు, మహేష్, శివ, ఉపేందర్,విద్యార్థినిలు మౌనిక,సరస్వతి, శ్రీలత, అనిత, సరిత,సంధ్య,పావని, పాల్గొన్నారు.

# ఈనెల 20న ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## - ధూప దీప నైవేద్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఫణికుమారశర్మ



నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ధూప దీప నైవేద్య అర్చకుల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించడానికి ఈనెల 20న నిర్వహిస్తున్న ఛలో సెక్రెటేరియట్ హైద్రాబాద్ కార్య క్రమానికి వేలాదిగా దూప దీప నైవేద్య అర్చకులు తరలిరావాలని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఫణికుమారశర్మ కోరారు. ఆయన ఆదివారం నేరేడుచర్లలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 6,500 మంది దూప దీప నైవేద్య అర్చకులు గ్రామీణప్రాంత దేవాలయాలలో విధులు నిర్వహిస్తున్నారని చాలీచాలని గౌరవ వేతనంతో కుటుంబ జీవనం కష్టతరంగా మారిందని తెలిపారు. ప్రతినెల ఇచ్చే గౌరవ వేతనం సకాలంలతో రాక నెల తరబడి పెండింగ్‌లో ఉండటం వల్ల దేవాలయాలలో నిత్యపూజలు చేయడానికి పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సుమారు 7నెలల నుండి నూతనంగా రాష్ట్రవ్యాప్తంగా నియమించబడిన గ్రామీణ ప్రాంత దేవాలయాలు 3,000ల మంది అర్చకులకు ఇప్పటి వరకు వేతనాలు రాలేదని తెలిపారు. కనీస వేతనం, ఉద్యోగభద్రత, 7నెలల పెండింగ్ వేతనాలు సాధించు

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు



పెన్‌పహాడ్,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:

రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామ శివారులో ప్రధాన రహదారిపై ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అనంతారం గ్రామానికి చెందిన మల్లిరెడ్డి రాంరెడ్డి సూర్యాపేటకు చెందిన దుర్గయ్య టివిఎస్ వాహనంపై సూర్యాపేట వైపునకు వెళుతుండగా, సూర్యాపేటనుండి గరిడేపల్లి మండలంలోని పరెడ్డి గూడెం గ్రామానికి చెందిన సైదులు అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై వస్తున్న క్రమంలో ఎదురెదురుగా గ్రామ శివారులో రెండు వాహనాలు ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా,. మరొకరి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని 108వాహనం ద్వారా సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

# నక్కగూడెం గ్రామంలో అంగరంగ వైభవంగా బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం

చింతలపాలెం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మండలపరిధిలోని నక్కగూడెం గ్రామంలో ఆదివారం అంగరంగ వైభవంగా బొడ్రాయి ప్రతిష్ట మహోత్స వ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలుభక్తి శ్రద్ధలతో బొడ్రాయి ప్రతిష్ట మహోత్స వంలో పాల్గొన్నారు. ఇందుకుగాను దేవాలయ కమిటి, గ్రామస్థుల ఆధ్వర్యంలో అర్చకులు, పురోహితులు, పూజారులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు జరిపారు. బొడ్రాయి ప్రతిష్ట మహోత్స వంలో భాగంగా శ్రీనాభిశిల, శ్రీజగదాంబిక, శ్రీసంత్ సేవాలాల్ మహరాజ్, ఆంజనేయ, జీవధ్వజఆలయ శిఖర, ముత్యాలపరమేశ్వరి, ప్రాణ ప్రతిష్ట మహోత్స వాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిష్ట కార్య క్రమం నిర్వహించిన అనంతరం ఏర్పాటుచేసిన అన్నదాన కార్య క్రమంలో పెద్ద ఎత్తున గ్రామప్రజలు, పరిసర ప్రాంతాల ప్రజలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# నేడు చింతలపాలెంలో విగ్రహ ధ్వజస్థంభ ప్రతిష్ట మహోత్సవం

చింతలపాలెం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

నేడు మండలకేంద్రమైన చింతలపాలెంలో శ్రీఉమామహేశ్వరస్వామి, శ్రీమది వ్రాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, మడియాల మాచదేవయ్యస్వామివార్ల విగ్రహ,ధ్వజ స్థంభ ప్రతిష్ట మహోత్స వాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఇందుకుగాను దేవాలయ కమిటి, గ్రామస్థుల ఆధ్వర్యంలో స్థానికులు, అర్చకులు, పురోహితులు, పూజారులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు భక్తి శ్రద్ధలతో జరిపారు. ఈ విగ్రహ, ధ్వజస్థంభ ప్రతిష్ట మహోత్స వాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయకమిటి, గ్రామప్రజలు,పెద్దలు తెలిపారు. పరిసర ప్రాంతాల ప్రజలు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున బొడ్రాయి, విగ్రహ ప్రతిష్ట మహోత్స వ వేడుకలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి దేవ దేవుళ్ల ఆశీస్సులు పొందగలరని ఆలయ కమిటి సభ్యులు కోరారు.

# సమ్మక్క జగిత్యాల ప్రాంత బిడ్డ

మొదటి పేజీ తరువాయి..

**సమ్మక్క జగిత్యాల జిల్లా పొలాస వాసియే....** సమ్మక్క సారలమ్మకు సంబంధించిన జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామస్తులు వయోవృద్ధుల కథనం ప్రకారం ఇలా ఉంది. ప్రస్తుత జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస అప్పటి పొలవాసను 12 శతాబ్దంలో గిరిజన దొర మేడరాజు పాలించాడు.(ఈ గ్రామంలో సమ్మక్క సారలమ్మల గుడి ప్రాచీన కాలం నుంచి ఉంది) ఆ రాజు వేటకు వెళ్లినప్పుడు అక్కడ పులుల సంరక్షణలో దివ్యకాంతులతో ఉన్న పసిపాపను చూసి గ్రామానికి తీసుకువచ్చి సమ్మక్క అని పేరు పెట్టారు.ఆ పసిపాప గ్రామంలో అడుగుపెట్టినప్పటి నుంచి అన్ని శుభాలే జరిగాయి.యుక్త వయస్సు వచ్చిన సమ్మక్కను మేడారం పాలించే పగిడిద్ద రాజుతో వివాహం జరిగింది.పగిడిద్ద రాజు మేడ రాజుకు మేనల్లుడు,పడిగిద్దరాజు సమ్మక్కలకు సారలమ్మ నాగులమ్మ కూతుర్లు జంపన్న కుమారుడు గోవింద రాజులతో సారలమ్మకు పెళ్లి చేశారు.మేడారం ప్రాంతం గోదావరి నదికి దగ్గరగా ఉంటుంది.ఈ ప్రాంతంలో ఉన్న సారవంతమైన భూములను ఆక్రమించేందుకు కాకతీయ రాజు రుద్రదేవుడు మేడారంపై దండెత్తాడు.మాఘ శుద్ధపౌర్ణమి నాడు కాకతీయుల శక్తికి పగిడిద్ద రాజు ,సారలమ్మ నాగులమ్మ గోవింద రాజులు వీరమరణం పొందారు.శత్రువుల చేతికి చిక్కి చావడం ఇష్టం లేని జంపన్న అక్కడికి సమీపంలోని సంపెంగ వాగులోకి దూకి మరణించాడు.అప్పటి నుంచి ఈ వాగుని జంపన్న వాగుగా పిలుస్తున్నారు. భర్త, కొడుకు, అల్లుడు, కూతురుల మరణ వార్త విన్న సమ్మక్క ఆందోళనకు లోను కాకుండా యుద్ధ భూమిలో వీరోచితంగా పోరాడింది.సమ్మక్క దాటికి తట్టుకోలేక శత్రు వర్గంలో ఒకడు వెనుక నుంచి బల్లెంతో బలంగా పొడిచిండు.తన రక్తంతో తడిస్తే ఈ ప్రాంతమంతా కరువు కాటకాలతో నిండి పోతుందని ఉద్దేశ్యంతో తన గాయానికి కట్టుకుని శత్రువులను హతమార్చుతూ మేడారం సమీపంలో ఉన్న చిలుకల గుట్ట వైపు పోతూ మార్గ మధ్యంలోనే అదృశ్యమైనది.గిరిజనులు సమ్మక్క కోసం అడవి అంతా గాలించగా నాగ వృక్షం నీడలో ఉన్న పాము పుట్ట దగ్గర పసుపు కుంకుమల భరిణ కనిపించింది.గిరిజనులు ఈ భరిణను సమ్మక్కగా భావించి తమ కోసం ప్రాణాలు అర్పించిన వారిని స్మరించుకుంటూ జాతర చేసుకుంటున్నారు.మేడారం జాతరకు వచ్చే భక్తులు జంపన్న వాగులో పుణ్య స్నానాలు చేస్తారు.ఈ తరువాత సమ్మక్క సారలమ్మ మహాజాతరలో పాల్గొని పూజలు చేస్తారు.రెండేళ్లకోసారి నాలుగు రోజుల పాటు ఈ మహా జాతర అంగరంగ వైభవంగా కొనసాగుతుంది.ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీ గిరిజన జాతరగా పేరు గాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ మహాజాతరకు ఆరు వేల ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేసినట్లు మేడారం జాతర కోసం ప్రత్యేకంగా 60 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేసిన బస్టాండ్ ఏర్పాటుచేసి ప్రారంభోత్సవంలో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పాల్గొని ప్రారంభించారు.అంతే కాకుండా భక్తుల కోసం 30 ప్రత్యేక రైళ్లు,ప్రత్యేక హెలికాప్టర్ సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.ఈ సమ్మక్క సారలమ్మ జాతరకు తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుండి అధికసంఖ్యలో లక్షలలో భక్తులు వస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు ఐఎఎస్ అధికారులతో పాటు,ప్రత్యేక రవాణా సౌకర్యంతో పాటు,మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు.కాగా ఇప్పటికే లక్షలలో భక్తులు మేడారం జాతరకు తరలివెలుతూ సమ్మక్క సారలమ్మ దైవదర్శనం చేసుకుంటున్నారు.




**సమ్మక్క జగిత్యాల జిల్లాలోని పొలాస గ్రామ బిడ్డ**

**హరి అశోక్‌కుమార్, న్యాయవాది, తెలంగాణ ఆల్‌సీనియర్‌సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు**



సమ్మక్క జగిత్యాల జిల్లాలోని పొలాస గ్రామానికి చెందిన ఆడబిడ్డని.అప్పటి పొలవాసను 12వ శతాబ్దంలో గిరిజన దొర మేడరాజు పాలించాడు.అదే సమయంలో అటవీ ప్రాంతంలో పుల్ల సంరక్షణలో దేవి దీపాలతో కాంతులతో పసిపాప కనిపించగా మేడరాజు ఆ పాపను తీసుకొని పొలాస గ్రామానికి వచ్చి తన సంరక్షణలో పెంచాడని యుక్త వయస్సు వచ్చినంక మేడారం పాలించే పగిడిద్దరాజుతో వివాహం చేసి ఇచ్చాడని పలువురు పొలాస గ్రామస్తులు,వయోవృద్ధులు చెబుతుంటారని పేర్కొన్నారు.

## ఓదెల మల్లన్న ఆలయంలో భక్తుల సందడి



**ఓదెల, ప్రభాత వార్త:** పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. ఆదివారం జాతర దినం కావడంతో, అలాగే మేడారం జాతర సమయం దగ్గర పడుతుండడంతో దూర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయంలో శ్రీ మల్లిఖార్జున స్వామి దర్శనానికి భక్తులు బారులు తీరారు. శ్రీ మల్లిఖార్జున స్వామిని కోరుకోగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి అని, ఆనాటి నుండి వస్తున్న భక్తుల నమ్మకం అని, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చనలు, పట్నాలు, పుట్టు వెంట్రుకలు, కోడెను కట్టుట బోనాలు తదితర మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా ఆలయ ఈవో బి. సదయ్య భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

## హరిహర దేవాలయంలో 20 నుండి బ్రహ్మోత్సవాలు

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని హరిహర దేవాలయంలో ఈనెల 20,21,22 తేదీలలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు ఎర్రబాటి రాజేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. 20 మంగళవారం ఉదయం గణపతిపూజతో ప్రారంభమై గౌరీ పూజ స్వస్తి పుణ్యాహవచనము,నవగ్రహ,యోగిని క్షేత్రపాలక వాస్తు సర్వతోభద్ర మండప,ఆరాధన మంగళహారతి మంత్రపుష్పము సాయంకాలము అగ్ని ప్రతిష్ట గణపతి హోమము సాయంకాల పూజ మంగళహారతి మంత్రపుష్పము తీర్థ ప్రసాద వితరణ 21 బుధవారం ప్రాతఃకాల పూజ మూలమూర్తులకు మహా స్నపన అభిషేకము మంగళహారతి మంత్రపుష్పము స్థాపిత దేవతహవనములు సాయంకాల పూజ మంగళహారతి మంత్రపుష్పం 22 గురువారం ఉదయం ప్రాతఃకాల పూజ మంగళ చండి హవనం రాత్రి శ్రీ పద్మవతి అలివేల మంగా సహిత వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుపబడును భక్తులందరూ ఆయా కార్యక్రమాలకు సకాలంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావలసిందిగా ఆలయ అభివృద్ధి కమిటీ ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## రాజన్నను దర్శించుకున్న సంగారెడ్డి ఎస్పీ



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ రాజన్నను ఆదివారం సంగారెడ్డి ఎస్పీ రూపేష్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించగా, ఆలయ పర్యవేక్షకులు తిరుపతి రావు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ చెక్కిళ్ల అశోక్, సిఐ కరుణాకర్, ఎస్ఐ దిలీప్ ఉన్నారు.

# వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి టీమ్‌కు జిల్లా కలెక్టర్ ఎన్క్వాస్ షీల్డ్

**వేములవాడ, ప్రభాతవార్త:** రోగులకు అత్యుత్తమ, నాణ్యమైన వైద్య సేవలు అందించడం, ఆసుపత్రిలోని విభాగాల మెరుగైన నిర్వహణకు గాను వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి కేంద్ర ప్రభుత్వం నుంచి నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్క్వాస్) సర్టిఫికేట్ పొందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులు, సిబ్బందికి ఎన్క్వాస్ షీల్డ్ అందజేశారు. ఫార్మసీ, ఓపిడి, అడ్మిన్, రేడియాలజీ, ఎమర్జెన్సీ, ఆక్సిలరీ, సర్వీసెస్, ఐపిడి, ఓటి, ల్యాబ్, మెటర్నిటీ వార్డులలో అందిస్తున్న సేవలకు గాను ఎన్క్వాస్ సర్టిఫికేషన్, లేబర్ రూమ్ మెరుగైన నిర్వహణకు గాను లక్ష్య ప్రోగ్రాంలో భాగంగా సర్టిఫికేషన్‌ను, అలాగే పిడియాట్రిక్ విభాగంలో ఉత్తమ వైద్య సేవలు అందించినందుకు గాను ముస్కాన్ సర్టిఫికేషన్‌ను వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి కైవసం చేసుకుంది. అవార్డు మీ బాధ్యతను మరింత పెంచిందని, ఇదే స్ఫూర్తితో ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన, అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆసుపత్రి



పర్యవేక్షకులు డాక్టర్ ఆర్.మహేష్ రావు, ఇన్‌ఛార్జి డిఎంహెచ్ఓ రజిత, ఆఫీస్ సూపరింటెండెంట్ నాగరాజు, డిస్ట్రిక్ క్వాలిటీ మేనేజర్ విద్యా సాగర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కేరళ హైస్కూల్‌లో సీసీఈ మానిటరింగ్ టీం పరిశీలన

**కోరుట్ల, ప్రభాతవార్త :** పట్టణంలోని కేరళ హైస్కూల్‌లో సీసీఈ మానిటరింగ్ టీం పదవ తరగతికి సంబంధించిన మార్కుల పరిశీలన చేపట్టారు. విద్యార్థుల ఫార్మేటివ్ బుక్స్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీసీఈ మానిటరింగ్ టీం ప్రభుత్వ ఉపాధ్యాయులు నల్ల శంకర్, కల్లెడ ప్రణయ్, తునికి సుధీర్, పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ.బారీ, ప్రిన్సిపాల్ సెలీనా బారీ, చైర్మెన్ హాది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వ్యవసాయ కళాశాల విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** గ్రామీణ వ్యవస్థాపక అవగాహన అభివృద్ధి యోజన కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా పోలాస వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఆదివారం గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. గ్రామంలో రైతులు సాగు చేస్తున్న పంటల విధానం, దిగుబడి తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. సామాజిక వనరుల ర్యాంకింగ్, కాలానుగుణంగా వచ్చే తదితర వచ్చే అంశాలపై ముగ్గులతో చిత్రాలు వేసి రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈఓ గౌతమి, సాయితేజ, అజయ్, మాజీ సర్పంచ్ అక్కపల్లి స్వరూప రాజనర్సింహారెడ్డి, పాతూరి రాజు, బొల్లారపు నరసింహ, మద్దుల శ్రీనివాస్, తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు. పోలాస కళాశాలకు చెందిన విద్యార్థులు మనీష, కీర్తి, గాయత్రి, చందన ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు.

